# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


సూర్యాపేట | శుక్రవారం | 06-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 301 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఆ చిప్ లు కొనుగోలు చేయొద్దంటున్న చైనా

వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు... ఇలా అనేక అంశాల్లో అమెరికా, చైనా మధ్య ఎప్పటినుంచో ఆధిపత్య పోరు జరుగుతోంది. ప్రభుత్వాల మధ్య స్పర్ధల కారణంగా కంపెనీలు ఇబ్బంది పడుతుండడం తెలిసిందే. తాజాగా, చైనాకు చెందిన నాలుగు పారిశ్రామిక సమాఖ్యలుసంఘాలు తమ దేశ కంపెనీలకు కీలక సూచనలు చేశాయి

### డిసెంబరు 6 నుంచి 10 వరకు పింక్ బాల్ టెస్టు

టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో భాగంగా రేపటి నుంచి రెండో టెస్టు జరగనుంది. కాగా, బ్యాటింగ్ లెజెండ్ విరాట్ కోహ్లీ, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాలను ఆసక్తికర మైలురాళ్లు ఊరిస్తున్నాయి. కోహ్లీ ఇప్పటిదాకా ఆస్ట్రేలియాపై టెస్టుల్లో 9 సెంచరీలు సాధించాడు.



## పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగం సక్సెస్...

### శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో ఛైర్మన్

,డిసెంబర్5,(నిజం చెప్తుతాం) శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిర్వహించిన పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ)కి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ అత్యంత కచ్చితత్వంతో, నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం సక్సెస్ అయిన నేపథ్యంలో, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. సూర్యుడి బాహ్య వాతావరణం కరోనాపై ప్రోబా ఉపగ్రహాలు చేపట్టే ప్రయోగాలకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని తెలిపారు. పీఎస్ఎల్వీ రాకెట్ సామర్థ్యానికి ఈ ప్రయోగం గీటురాయిలా నిలుస్తుందని ఇస్రో ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష ఆవిష్కరణల రంగంలో భారత్ కీలక పాత్ర ఈ ప్రయోగం ద్వారా స్పష్టమైందని వివరించింది.

## కేసీఆర్ తన పెద్దరికాన్ని...
# నిలబెట్టుకోవాలి

- ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.
- అసెంబ్లీలో ప్రభుత్వానికి ప్రతిపక్షానికి ఒకే ప్రాధాన్యం ఉంటుంది
- ప్రతిపక్షనాయకుడిగా కేసీఆర్ కు బాధ్యత లేదా..
- ఆత్మగౌరవంతో బతకాలనేది ప్రతి ఒక్కరి కల
- ప్రతి ఒక్కరికీ అందించాలనేది ఇందిరమ్మ ఆలోచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్తుతాం) పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలి.. ఇప్పటికైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.-అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అంటే కేవలం కాంగ్రెస్ సభ్యులే కాదు.119 ఎమ్మెల్యేలు అంటూ తెలిపారు ప్రభుత్వంలో కేసీఆర్ ప్రతిపక్షనాయకుడి బాధ్యతను నిర్వర్తించాలంటూ కోరారు..అసెంబ్లీలో ప్రభుత్వానికి ప్రతిపక్షానికి ఒకే ప్రాధాన్యం ఉంటుందని వివరించారు... ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే కాకుండా.. సూచనలు ఇవ్వాలని కోరారు. గురువారం సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి విపక్ష నేతలు సూచనలు ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదన్నారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు. దెబ్బతీస్తున్నారంటూ మండిపడ్డారు. పాలక, ప్రతిక్షాలు అంటే శత్రుపక్షాలు అన్నట్టుగా వాతావరణం సృష్టించారని.. ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ సభ్యులు మాత్రమే కాదు.. 119 మంది సభ్యులు కలిస్తేనే ప్రభుత్వం అంటూ వివరించారు.ప్రతిపక్షనాయకుడిగా కేసీఆర్ కు బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్. ప్రజాస్వామ్యంలో ఎవరి పాత్ర వాళ్లు పోషిస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ఫామ్ హౌస్లు, పార్టీ ఆఫీసులు కట్టుకోవడంలో చూపించిన శ్రద్ధ పేదల ఇళ్లు నిర్మించడంలో చూపించలేదని బీఆర్ఎస్పై విమర్శలు చేశారు సీఎం రేవంత్. పేదల ఇళ్ల నిర్మాణంపై గత ప్రభుత్వంపై ఫోకస్ పెట్టలేదన్నారు. కేటీఆర్, హరీష్ రావుది చిన్న పిల్లల మనస్తత్వం అంటూ కామెంట్ చేశారు సీఎం రేవంత్రెడ్డి. వాళ్లది శాడిస్టిక్ మెంటాలిటీ అంటూ విమర్శలు చేశారు.ఆత్మగౌరవంతో బతకాలనేది ప్రతి ఒక్కరి కల అని.. పేదల కలను ఆనాడే ఇందిరమ్మ గుర్తించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.. కూడు, గూడు, గుడ్డ ప్రతి ఒక్కరికీ అందించాలనేది ఇందిరమ్మ ఆలోచన అని.. తెలిపారు. వ్యవసాయ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పేదలకు పట్టాలు ఇచ్చారు... ఒక్క తెలంగాణలోనే 35లక్షల భూ పంపకాలు చేపట్టారన్నారు.. ఆత్మగౌరవంతో బతకాలనే కల నెరవేరాలంటే సొంత ఇళ్లు ఉండాలన్నారు. గుడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ, ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదంటూ తెలిపారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమలులో లోపం ఉంటే విశ్వసనీయత దెబ్బ తింటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అసలైన అర్హులకే ఇళ్లు అందించే ప్రయత్నం చేస్తున్నామని.. ప్రజాపాలనలో వచ్చిన అప్లికేషన్ల పరిశీలనతో పాటు.. ఏఐని ఉపయోగించి లబ్ధిదారులను ఎంపిక చేసామన్నారు. రాష్ట్రంలో నాలుగుమరలకల ఇళ్ల నిర్మాణానికిఅనుమతులు ఇచ్చామని తెలిపారు.

### 5లక్షల ఆర్థిక సాయం..

ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ద్వారా ప్రభుత్వం దరఖాస్తుదారుల వివరాలను సేకరించింది. పైలట్ ప్రాజెక్ట మహబూబ్నగర్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్ జిల్లాల్లో వివరాల సేకరణ జరగనుంది.. తొలి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. సొంత నివాస స్థలాలు ఉన్నవారికి మొదటి విడతలో అవకాశం ఇవ్వనునానారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించనుంది.



## హైదరాబాద్లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి రూ.5,942 కోట్ల నిధులు విడుదల

- హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రోడ్ల అభివృద్ధికి నిధులు
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్
- వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఉత్తర్వులు

హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్తుతాం) హైదరాబాద్లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చింది. ఈ మేరకు రూ.5,942 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మొత్తాన్ని హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్ఫార్మేటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టులో భాగంగా చేపట్టే రోడ్ల విస్తరణకు ఖర్చు చేయనున్నారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఇటీవల హెచ్-సిటీలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తాజాగా, ప్రభుత్వం జీహెచ్ఎంసీలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల్లో చేపట్టనున్న పనులకు నిధులను మంజూరు చేసింది. సికింద్రాబాద్ జోన్లోని ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణ కోసం అత్యధికంగా రూ.940 కోట్లు విడుదల చేసింది.ఖాజాగూడ, ఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ల అభివృద్ధికి రూ.887 కోట్లు, మియాపూర్ క్రాస్ రోడ్డు నుంచి ఆల్విన్ క్రాస్ రోడ్డు వరకు 6 లేన్ ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు 3 లేన్ అండర్ పాస్ నిర్మాణానికి రూ.530 కోట్లను విడుదల చేసింది. టీకేఆర్ కాలేజీ జంక్షన్ నుంచి మందమల్లమ్మ చౌరస్తా వరకు సిక్స్ లేన్ ఫ్లైఓవర్ కోసం రూ.416 కోట్లు, రైతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## రేవంత్ రెడ్డి ఆదేశాలతో పని చేస్తే ఆ తర్వాత
# ఇబ్బందిపడేది మీరే

### పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక...

- కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భావించవద్దని సూచన
- రేవంత్ రెడ్డి పాలన ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపిస్తోందని ఆగ్రహం
- పోలీసులతో రాజ్యమేలే ప్రభుత్వం మనుగడ సాధించలేదని హెచ్చరిక



హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్తుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు పని చేస్తే ఆ తర్వాత ఇబ్బందిపడేది వారేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భావించవద్దన్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఆయనను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు చెబుతున్న మార్పు... నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, రాజ్యాంగ ఉల్లంఘనలేనని ఎద్దేవా చేశారు. పోలీస్ స్టేషన్లన్నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయని విమర్శించారు. ఎఫ్ఐఆర్లు పోలీస్ స్టేషన్లలో కాకుండా గాంధీ భవన్లో తయారవుతున్నాయని ఆరోపించారు.ఎవరి మీద ఏ సెక్షన్లు పెట్టాలి... ఎవరిని అరెస్ట్ చేయాలో గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వస్తున్నాయన్నారు. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి పగబట్టినట్లుగా ఉందన్నారు. ఇది ప్రజాపాలన కాదు... రాక్షస పాలన అని మండిపడ్డారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ఒక్క మంచి పనైనా చేశారా? అని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు... కానీ ఏడో గ్యారెంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు.పోలీసులను అడ్డుపెట్టుకొని గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. పోలీసులతో రాజ్యమేలితే ప్రభుత్వం మనుగడ సాధించలేదని హెచ్చరించారు.



## ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం...

### జబర్దస్త్ రాంప్రసాద్కు గాయాలు

**తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం**

**రాంప్రసాద్ షూటింగ్ స్పాట్కు వెళుతుండగా ప్రమాదం**

**కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి ఓ వాహనం ఢీ**

ముందున్న మరో కారును ఢీకొన్న రాంప్రసాద్ కారు

హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్తుతాం) హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో జబర్దస్త్ కమెడియన్ రాంప్రసాద్కు గాయాలయ్యాయి. తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఆయన కారు ప్రమాదానికి గురైంది. రాంప్రసాద్ షూటింగ్ స్పాట్కు వెళుతుండగా సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి ఓ వాహనం ఢీకొట్టింది.దీంతో రాంప్రసాద్ కారు ముందున్న మరో కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రాంప్రసాద్కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అతని కారు బాగా దెబ్బతిన్నది. రాంప్రసాద్ గాయపడడంతో అతడిని 108లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు.

## అల్లు అర్జున్ టీంపై కేసు నమోదు...

- భద్రతాపరమైన నిర్లక్ష్యం వహించినందుకు థియేటర్ యాజమాన్యంపై కేసు
- హీరో వస్తున్న సమాచారాన్ని ఇవ్వలేదని అల్లు అర్జున్ టీంపై కేసు
- కేసు వివరాలను వెల్లడించిన సెంట్రల్ జోన్ డీసీపీ

హైదరాబాద్,డిసెంబర్5,(నిజం చెప్తుతాం) హైదరాబాద్లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్లో గల సంధ్య థియేటర్ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు... అల్లు అర్జున్ టీంపై, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. పుష్ప-2 ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ ఈ థియేటర్కు వస్తున్న సందర్భంలో భద్రతాపరమైన నిర్లక్ష్యం వహించినందుకు థియేటర్ యాజమాన్యంపై, హీరో వస్తున్న సమాచారాన్ని పోలీసులకు సకాలంలో చెప్పకుండా బాధ్యతారాహిత్యంగా వహించారంటూ అల్లు అర్జున్ టీంపై బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 105, 118 కింద కేసు నమోదు చేశారు.కేసు వివరాలను సెంట్రల్ జోన్ డీసీపీ వెల్లడించారు. నిన్న రాత్రి 9.40 గంటలకు ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని సంధ్య థియేటర్లో పుష్ప-2 ప్రీమియర్ షో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ షోకు సినిమాలో నటించిన కీలక నటులు వస్తున్నట్లు అటు అల్లు అర్జున్ టీం, ఇటు థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు భద్రతా చర్యలు తీసుకోలేదన్నారు. థియేటర్లోకి వచ్చే వారిని అదుపు చేసేందుకు ఎంట్రీ, ఎగ్జిట్లో ఎలాంటి ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేయలేదన్నారు.

## ఆలేరులో ఎమ్మార్పీఎస్ బైక్ ర్యాలీ

ఆలేరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం)



ఎమ్మార్పీఎస్ మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి కూరేళ్ల రమేష్ మాదిగ,జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ ఆధ్వర్యంలో ఆలేరులో బైక్ ర్యాలీ నీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ,మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ తక్షణమే చేయాలని అన్నారు.మాదిగ మాదిగ ఉపకులాల వెనకబాటుతనంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన వర్గీకరణకు మద్దతు తెలుపాలన్నారు.అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లలో మాదిగ,మాదిగ ఉపకులాలకు జనాభా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలన్నారు.అదే విధంగా అసైన్డ్ భూమిని రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు.అనాదిగా వస్తున్న జీవన ఆధారం మాదిగల డప్పు,చెప్పు చేస్తున్న వృత్తిదారులను గుర్తించి 4 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.బైక్ ర్యాలీ 4వ రోజు ఆలేరుకు చేరుకున్న సందర్భంగా ఇట్టి బైక్ ర్యాలీకి రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి,యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్,మండల అధ్యక్షుడు బైరపాక సురేష్ ర్యాలీకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బొట్ల శ్రీనివాస్,రామచర్ల సిద్ధులు,కంతి బాలరాజు,ముద్దెపాక కృష్ణ,మురళి,రత్నాకర్,శేఖర్, అనీల్,చిరంజీవి,శ్రీకాంత్,రమేష్ ,కుమార్,లాజర్,కేశవులు పాల్గొని బైక్ ర్యాలీ పటేల్ గూడెం, శ్రీనివాసపురం, గుండ్లగూడెం, సాయిగూడెం, మంథనపల్లి తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన శారాజిపేట్ విద్యార్థులు




ఆలేరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం)

68వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఇటీవల ఆలేరులో నిర్వహించినటువంటి ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు అండర్ - 14 విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.జ్యోతి రాజు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ తెలిపారు.పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు ఆలకుంట్ల వైష్ణవి,మొరిగాడి తీర్థ శ్రీ,8వ తరగతి విద్యార్థులు చెరుకూరి మహేందర్,గౌతమ్ సోలంకి ఎంపికైనట్లు తెలిపారు.ఈ డిసెంబర్ నెలలో వనపర్తిలో జరుగు రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరరావు,సంజీవరెడ్డి,నసీరుద్దీన్,కృపాకర్, కాంతారావు, శ్రీనివాస్, సంగీత,దయాకర్,రామ్ చందర్,దివాకర్,ఎల్లేంద్ర తదితరులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. పాడి గేదే మృతి

వలిగొండ డిసెంబర్ 5 (నిజం చెపుతాం)



మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు గంగదారి జంగయ్య కు సంబంధించిన పాడి గేదే గురువారం మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరుకు తగిలి విద్యుత్ ఘాతంతో పొట్ట కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభం నుండి వైరు జారి నేలపై ఉండడం వల్లనే తన గేదె మృతి చెందిందని, ఇది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే అని వాపోయాడు. గేదే విలువ లక్ష రూపాయలు ఉంటుందని ఆర్థికంగా ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఇకనైనా నేలపై ఉన్న విద్యుత్ వైరు ను కరెంటు స్తంభానికి బిగించి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక రైతులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

## విమానశ్రయానికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టాలి




అసెంబ్లీ సీతాకాల సమావేశాలలో తీర్మాణం చేయాలిలి

టి ఆర్ జి ఎస్ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు రవి నాయక్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ డిమాండ్

తిరుమలగిరి (సాగర్( నిజం న్యూస్):05-12-2024బీ

కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేయనున్న మామ్నూరు (వరంగల్ ) విమానాశ్రయానికి లంబాడీల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పేరును నిర్ణయిస్తూ తెలంగాణ అసెంబ్లీ, సీతకాల సమావేశంలో తీర్మాణం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం (%ు=+ూ%) వ్యవస్మాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మామ్మూరు (వరంగల్)లో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమి సేకరించడానికి మరియు డిటైల్ ప్రాజెకు రిపోర్ట్లు (%ఞూ=%) తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాలు భూమి గుర్తించి 205 కోట్ల రుపాయలను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో లంబాడీలు అత్యధికంగా వుండే వరంగల్ జిల్లా లో ఏర్పాటు చేయనున్న విమానశ్రయనికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టడం ద్వారా దేశవ్యాప్తంగ వున్న 14 కోట్ల మంది లంబాడిల ఆత్మ గౌరవం గుర్తించే విధంగా తెలగాణ అసెంబ్లీ తీర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.అభినందనలతో...

## ఘనంగా ఏజెఆర్ జన్మదిన వేడుకలు



వలిగొండ డిసెంబర్ 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త, ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

పహిల్వాన్ పూర్ గ్రామ విద్యార్థులకు అరటి పండ్లు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో ఏజర్ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుడిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్



యాదగిరిగుట్ట,డిసెంబర్ 5(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.అర్చకులు అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అభిషేక పూజలో పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేదాశీర్వచనలు అందించగా.ఈవో భాస్కరరావు స్వామివారి చిత్రపటం,ప్రసాదం అందజేశారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్



రాజపేట,డిసెంబర్5(నిజంచెపుతాం)

రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన బర్ల బాల్ నర్సు ఇటీవల మరణించగా.గురువారం సామాజిక వేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి. 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బూరుగు శేఖర్ రెడ్డి,జెల్ల యువసేన సభ్యులు కర్ణాకర్,మచ్చేందర్,గణేష్,ప్రసాద్,మనోహర్ నాగరాజు,కమలాకర్,నగేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఎంసిపిఐ(యూ) ధర్నా - ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్




మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఈరోజు (05-12-2024) ఎంసిపిఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడారు. వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అందులో కేవలం మహిళలకు ఉచిత బస్సు పాస్ మాత్రమే అమలు చేయడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తక్షణం డిమాండ్లు:

వృద్ధులకు రూ. 4000 మరియు వికలాంగులకు రూ. 5000 పింఛన్లను వెంటనే అమలు చేయాలి.పేద మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వాలని వాగ్దానం అమలు చేయాలి.కౌలు రైతులకు కార్డులు పంపిణీ చేసి వారికోసం సంవత్సరానికి రూ. 15,000 అందించాలి.వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000 ఇస్తామని హామీ నెరవేర్చాలి.రద్దు చేసిన 3000 బస్సులను పునరుద్ధరించి, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తక్షణమే ఈ సేవలు అందించాలి.రైతు బంధు సాయాన్ని 10 ఎకరాలు కలిగిన అర్హులైన రైతులందరికీ అందించాలి.

రైతు రుణమాఫీ మిగిలిన మొత్తాన్ని వెంటనే అమలు చేయాలి.


నిరుద్యోగ భృతి రూ. 5000 ప్రతి నిరుద్యోగునికి చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై విమర్శలు:

ప్రజాస్వామ్య పునరుద్ధరణ పూర్తిగా విఫలమైందని, అడవుల్లో అమాయక ప్రజలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిలిపివేయాలని అన్నారు.

ప్రజలపై జరుగుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతి, చంద్రకళ, భరత్, నాయకులు మురళి, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, కిరణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలపై దేశ రాజధాని ఢిల్లీలో గళమెత్తిన బీసీ నేత లింగంగౌడ్




మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

ఓబీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలిరిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయాలని,జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలు దేరి వెళ్ళడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి (ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నవారికి) ఉద్యోగాలు వచ్చాయని అగ్రకులాల జనాభా ఆరు శాతం ఉంటే వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని,కానీ దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభా 50% పైగా ఉంటుందని రిజర్వేషన్ల శాతం మాత్రం 27 శాతం మాత్రమే కనుక ఓబీసీలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాజుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ విక్రం బాలగోని బాలరాజు, ఐలి వెంకన్న కుల్కచర్ల శ్రీనివాస్,కుందారం గణేశ చారి ఈడిగ శ్రీనివాస్ నరసింహ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో పతాంజలి యోగా సభ్యుల వినూత్న నిరసన - క్యాంప్ ఆఫీస్ ఆవరణలో యోగా...



మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడలో పతాంజలి యోగా సభ్యులు తమ సమస్యలను పట్టించుకోకపోవడంపై వినూత్న నిరసన చేపట్టారు. 8 నెలలుగా అనేక సార్లు ప్రయత్నించినా, మిర్యాలగూడ ఎమ్మెల్యే నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో వారు ఈ రోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో యోగా చేసారు.

సభ్యులు కోరేది ఒకే ఒక్కటి %-% రోజువారీ యోగా చేయడానికి బీసీ భవన్ లేదా కేసీఆర్ కళాభారతిలో కొంత సమయం పాటు స్థలం ఇవ్వాలని. అంతేకాదు, వారు కొన్నిసార్లు మిర్యాలగూడ యోగా క్లబ్ సభ్యులను కూడా వెంటబెట్టుకొని ఎమ్మెల్యేను కలిసే ప్రయత్నం చేశారు."ఆరోగ్యమే మహా భాగ్యం" అన్న సంకల్పంతో, మతాలు, కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆరోగ్యవంతులను చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.

యోగా సభ్యుల ఆవేదన:

"మేము 8 నెలలుగా సమస్య పరిష్కారం కోసం క్యాంప్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాం. చివరికి క్యాంప్ ఆఫీస్ ఆవరణలోనే యోగా చేసి తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చాము," అని సభ్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల దృష్టిని ఆకర్షించడమే కాకుండా, తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్రజల పాలన కళాయాత్ర కార్యక్రమం



వెూటకొండూరు: డిసెంబర్ 05(నిజం చెపుతాం)

వెూటకొండూరు మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ప్రజల పాలన కళాయాత్ర జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ సెక్రెటరీ పాల్గొని ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులు ఎర్రచరణ్ రాజ్,మందుల కృష్ణ, తాటిపాముల శంకర్,సుడి లావణ్య,భూపతి సిద్దులు,ఉప్పల శంకరయ్య,ఎండి.జాంగిర్,గొల్లపల్లి కిట్టు,పన్నీర్ కనకరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూమండ శ్రీనివాస్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ వారు మాట్లాడుతూ..రోజు గ్రామాలు చాడ,వర్టూరు, మోటకొండూరులో కళాప్రదర్శన నిర్వహించడం జరిగింది.

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి



గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియా నాయక్

మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

లంబాడీల ఓట్లతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు కు మంత్రి పదవి ఇవ్వకుండా మోసం చేస్తుందని వే ను వెంటనే లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటియా నాయక్ మిర్యాలగూడలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీలకు నామినేటెడ్ పోస్టులు వరకే పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు త్వరలో జరిగే మంత్రి విస్తరణ లో లంబాడీలకు గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని అదేవిధంగా ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ నాయక్ నాగరాజు నాయక్ అంజయ్య వెంకట నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ శుభకార్యాలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నల్లమోతు ,తిప్పన



మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు, మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వివాహాల వివరాలు:

1. మిర్యాలగూడ టౌన్ చర్చి రోడ్డు నివాసులు కాశీమళ్ల సామెలు కుటుంబ సభ్యుల వివాహ విందు వారి స్వగృహంలో నిర్వహించారు. 2. సూర్య రైస్ ఇండస్ట్రీస్ ఎండి ఇనుగుర్తి మోహన్ రావు కుమారుడి వివాహం హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వెన్షన్ హాల్లో జరిగింది. 3. హౌసింగ్ బోర్డు నివాసులు పశ్య మనోహర్ రెడ్డి కుమారుడి వివాహం టిఎన్ఆర్ గార్డెన్స్ నందిపహాడ్లో నిర్వహించారు. 4. రామచంద్రగూడెంకు చెందిన సింగారపు సత్తిరెడ్డి కూతురి వివాహం ఎస్వీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో జరిగింది. 5. వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన కల్లుట్ల ఓబి రెడ్డి కూతురి వివాహ ప్రధాన కార్యక్రమం వారి స్వగృహంలో నిర్వహించారు.ఈ వివాహ వేడుకల సందర్భంగా వారు నవ దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

హాజరైన ప్రముఖులు:నల్లగొండ రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డి, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షులు ర్యాంబో శ్రీనివాస్ రెడ్డి, బారెడ్డి అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పశ్య శ్రీనివాస రెడ్డి, మన్నెం శ్రీనివాస రెడ్డి, తీరందాసు విష్ణు, యర్రమళ్ళ దినేష్, నల్లగుంటుల నాగభూషణం, చార్లీ, మాలావత్ రవీందర్ నాయక్, దుండిగాల శ్రీనివాస్, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వివాహ వేడుకలకు హాజరైన ప్రముఖుల శుభాకాంక్షలు కొత్త జీవితానికి కొత్త వెలుగులు ప్రసరిస్తాయని ఆకాంక్షించారు.

# మిర్యాలగూడలో ప్రపంచ నేల దినోత్సవం.. రైతు అభివృద్ధి కోసం కిసాన్ కాంగ్రెస్ నాయకుల సూచనలు



మిర్యాలగూడ, డిసెంబర్ 5(నిజం న్యూస్). మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ, రైతులు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయడం ద్వారా భూమి ఉత్పాదకతను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న వరి బోనస్‌లను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు వేయడం ద్వారా నష్టాలు తగ్గుతాయని చెప్పారు.

రైతులకు సూచనలు:

1. భూసార పరీక్షలు: రైతులు భూసార పరీక్షలు చేయించుకుని, పంటల కోసం అవసరమైన ఎరువులను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు.

2. పంట మిగతాలు తగలపెట్టకూడదు: పంట మిగతాలను కాల్చడం వల్ల భూమి భూసారం తగ్గుతుందని, దీని వల్ల భవిష్యత్‌లో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. 3. కల్తీ విత్తనాలపై చర్యలు: రైతులకు కల్తీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ నిబద్ధతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నాగమణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏఈఓలు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని, రైతులు అందుబాటులో ఉన్న పథకాల ద్వారా లబ్ధి పొందాలని ముదిరెడ్డి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.

# నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ రెడ్డి



మోటకొండూరు: డిసెంబర్ 05(నిజం చెపుతాం)

మోటకొండూరు మండలంలోని మాటూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకలి విగ్నేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి వీరితో పాటు ఈ వివాహ కార్యక్రమంలో ఆత్మకూరు పాక్స్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెన్నే సిద్ధులు, గంగరాజు అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు భైరపాక నర్సింగ్, ఏకు సంతోష్ రెడ్డి, సందేపల్లి శ్రీకాంత్, భైరపాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అందే అఖిల్



ఆలేరు డిసెంబర్ 5 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఎన్నికల్లో ఆలేరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన అందె అఖిల్. ఈ సంధర్బంగా పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు, బంద్రు జాంగిర్, కర్రె అజయ్, పర్రె రమేష్, ఎర్రోజు రాజు, పెండ్యాల నాగరాజ్, బోడ శ్రీకాంత్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

రాజాపేట, డిసెంబర్ 5(నిజంచెపుతాం)

సీఎం కప్ -2024 పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 6 వరకు గ్రామపంచాయతీ కార్యదర్శుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో నాగవేణి సూచించారు. గ్రామస్థాయిలో క్రీడలు 7,8న వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఇతర క్రీడా పోటీలునిర్వహించనున్నారు. గ్రామస్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు మండల స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ డిసెంబర్ 5 (నిజం చెపుతాం)

వ ు ం డ ల ం లో ని మొగిలిపాక గ్రామంలో మచ్చ పాపయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఎస్సీ కాలనీ వాసులు అందరూ కలిసి తమకు తోచినంత సహాయం చేసి 25,500 రూపాయలను గురువారం మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీకి చెందిన పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ: యాదగిరిపల్లి గ్రామంలో పిచ్చి కుక్కల దాడి - సిపిఐ నాయకుడు బంటు వెంకటేశ్వర్లు బాధితులను పరామర్శించారు



మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి గ్రామంలో నాలుగో తేదీన పిచ్చి కుక్క అత్యంత ఉన్మాదకంగా ఆరుగురిపై దాడి చేసి కండలను చీల్చింది. ఈ దాడిలో నక్క బక్కమ్మ, గువ్వల దుర్గమ్మ, దుండిగాల ఉష, మంగలి పద్మ, జానపాటి మల్లయ్య, ఇంకా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

ఈ నేపథ్యంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఈరోజు హాస్పిటల్‌కు వెళ్లి బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పిచ్చి కుక్కల సమస్య తీవ్రమైందని, చిన్నపిల్లలు, వృద్ధులు బయట తిరగలేని పరిస్థితి నెలకొన్నట్లు తెలిపారు. వీధుల్లో వందల సంఖ్యలో తిరుగుతున్న వీధి కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నాయని, కోతుల బెడదతో కూడా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులపై నిప్పులు చెరిగిన సిపిఐ నాయకులు

బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "ఇందుకు సంబంధించిన అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి వీధి కుక్కలను అరికట్టే చర్యలు తీసుకోవాలి. కోతులను పట్టించి అడవుల్లో వదిలివేయాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉంది" అని స్పష్టం చేశారు.

పరామర్శ కార్యక్రమంలో దుండిగాల సతీష్, గువ్వల నాగయ్య, గువ్వల అశోక్, బంటు రేణుక, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టుటకు ప్రజలు ప్రజా ఉద్యమాలలో భాగస్వాములు కావాలి.. ఆర్ జనార్ధన్..

రాజాపేట, డిసెంబర్5(నిజంచెపుతాం)




పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించకుండా, అమర వీరుల ఆశయాలను సాధించకుండా ప్రజలకు విముక్తి లేదని, సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ల జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్, మామిడాల బిక్షపతి స్పష్టం చేశారు. రఘునాథపురం గ్రామంలో గురువారం రైతాంగ ప్రతిఘటన పోరాట అమర యోధుడు కామ్రేడ్ కటకం అంజన్న 44 వ వర్ధంతి సభను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శులు కొంగరి సాయిరాం, యెర్ర మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ కటకం అంజన్న స్మారక స్థూపం వద్ద మామిడాల బిక్ష పతి జెండాను ఆవిష్కరించి. అంజన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్, భిక్షపతి మాట్లాడుతూ, కామ్రేడ్ కటకం అంజన్న కమ్యూనిస్టు విప్లవకారునిగా ప్రజలకు, రైతు. కూలీలకు అనేక ఆపద సమయాలలో అండగా నిలబడ్డాడని ముఖ్యంగా దున్నే వారికే భూమి నినాదాన్ని సమున్నతంగా ముందుకు నడిపడని ,భూమి లేని పేదలకు భూములు పంచాలని, పేదలు, సామాన్యులు, మద్యతరగతి, కార్మిక వర్గం, పాలేర్లకు జీతాలు, కూలోల్లకు కూలీ రేట్లు కోసం కొట్లాడిన గొప్ప నక్సలైట్ నాయకుడని కొనియాడారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను అణిచివేసే విధానాలను అమలు చేస్తున్నాయని, అందులో భాగంగానే బూటకపు ఎన్ కౌంటర్ లలో నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపుతున్నాయని అన్నారు. తెలంగాణలో ప్రజలు మార్పును కోరుకొని బీఆర్ఎస్ పార్టీని మట్టికరిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలు, రైతులు పేదలైన గిరిజనుల పట్టా భూములను గుంజుకుని రైతులను దెబ్బతీయాలని పూనుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీడివిజన్ కార్యదర్శులు బెజడి కుమార్, ఇక్కిరి సహదేవ్, నాయకులు మామిడాల సోమయ్య, ఆర్ సీత, కళ్లెపు అడవయ్య, ఒగ్గు మల్లయ్య, నాగరాజు, బర్మ బాబు, యాదగిరి, ఇక్కిరి శ్రీనివాస్, వంగాల నర్సిరెడ్డి, పుండరీకం, సుంచు రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాలతో చేపల పెంపకం అనారోగ్య సమస్యలు%-% మాఫియాను అరికట్టాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం



మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ రూరల్ రుద్రారం గ్రామంలో చికెన్ షాపుల నుండి వ్యర్థాలు చాపల చెరువులకు పారవేయడం వల్ల ప్రజలు, జంతువులు అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితి నెలకొంది. చికెన్ వ్యర్థాలతో చెరువులో పెరిగిన చాపలు ప్రజల ఆరోగ్యంలో గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధుల వంటి సమస్యలను తలెత్తిస్తున్నాయి. ఈ వ్యర్థాలు బోర్లోకి చేరడం వల్ల ప్రజలు, పశువులు ప్రమాదకరమైన అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని నివారించడానికి, మిర్యాలగూడ వాసి మూడవత్ జగన్ నాయక్ సబ్ కలెక్టర్ గారికి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ పత్రంలో, "చికెన్ షాపుల నుండి పోతున్న వ్యర్థాలను అరికట్టాలని, రుద్రారం ప్రజలకు మరియు జంతువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా చూసుకోవాలని" పేర్కొన్నారు. ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ యూనివర్సిటీలో ఓబీసీలపై వివక్షత




మిర్యాలగూడ డిసెంబర్ 5 (నిజం న్యూస్)

జే ఎన్ యూ లో ఓబీసీ లకు తీవ్ర అన్యాయం, ప్రశ్నించేందుకు వెళ్లిన తీన్మార్ మల్లన్న మరియు తమ్మడ బోయిన అర్జున్...

దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఓబీసీ విద్యార్థులకు సీట్ల కేటాయింపులో అలాగే ఓబీసీ అధ్యాపక బృందానికి నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆ యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది ద్వారా తీన్మార్ మల్లన్న టీమ్ తెలుసుకుంది. కాగా వెంటనే యూనివర్సిటీని సందర్శించాలని అక్కడికి తీన్మార్ మల్లన్న, అతని టీమ్ వెళ్లి సంబంధిత అంశాలపై ఆరాతీయగా భయంకర విషయాలు వెల్లడయ్యాయి. అసలు విషయం ఏంటని తెలుసుకోగా జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ మరియు ఏబీవీపీ లాంటి బిజెపి సంబంధిత విద్యార్థి సంఘాలకు వారికి సీట్ల కేటాయింపులో ముగ్గు చూపుతున్నారని ముఖ్యంగా ఓబీసీ విద్యార్థులకు సీట్ల కేటాయింపులు మరియు అధ్యాపక బృందం నియామకాల్లో కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని వెల్లడైంది కాగా ఈ విషయంపై దేశ రాజధాని ఢిల్లీలో రేపు తీన్మార్ మల్లన్న టీం భారీ ఎత్తున ఆందోళన నిర్వహించటానికి నిర్ణయం తీసుకుందనీ మల్లన్న టీమ్ ముఖ్య సభ్యులు తమ్మడబోయిన అర్జున్ తెలిపారు. కాగా యూనివర్సిటీని సందర్శించిన వారిలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, వట్టే జనయ్య, సూర్యారావు, నీలం అంజి తదితరులు ఉన్నారు

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి యు టి ఎఫ్)



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ - TUTF
Telangana United Teacher's Federation
(Regd.No.501/2011)
Joint staff Council & Recogn. G.O.Rt.No. 1487 Gen.Admin (SW) Dept. Dt. 30-07-20
3-5-305, Himayath Nagar, Hyderabad. Email : tutftelangana@gmail.com

President
Ramineni Venkateshwarlu
Cell : 8341194093, 9948706336.

General Secretary
Lachumalla Venkanna
Cell : 9640819105

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.యు.టి.ఎఫ్.)

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.యు.టి.ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి), లచ్చుమల్ల వెంకన్న (ఎల్.వి) గార్లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దాదాపు ఇరవై వేల మంది వివిధ హోదాలలో తక్కువ జీతంతో ఉద్యోగాలను చేస్తున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఈ నెల 6,7 తేదీలలో జిల్లా కేంద్రంలో నిర్వహించ తల పెట్టిన నిరసన దీక్షలకు, 9వ తారీఖు నుండి తలపెట్టిన నిరవదిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా, కనీసం పనికి తగ్గ వేతనం లేకుండా వెట్టి చాకిరి చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నా

ఉద్యోగ సంక్షేమం దృష్ట్యా ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ

పెన్ పహాడ్ డిసెంబర్ 5 నిజం చెపుతాం:

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి యు టి ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామినేనీ వెంకటేశ్వర్లు(ఆర్.వి), లచ్చుమల్ల వెంకన్న(ఎల్.వి) మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దాదాపు ఇరవై వేల మంది వివిధ హోదాలలో తక్కువ జీతం తో ఉద్యోగాలను వెళ్లదీస్తున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఈ నెల 6,7 తేదీలలో జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన నిరసన దీక్షలకు, 9 వ తారీఖు నుండి తలపెట్టిన నిరవదిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా,కనీసం పనికి తగ్గ వేతనం లేకుండా వెట్టి చాకిరి చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఉద్యోగ సంక్షేమం దృష్ట్యా ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు వారికి కనీస వేతనం తో ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమి అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



పెన్ పహాడ్ డిసెంబర్5 నిజం చెపుతాం:

భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమి అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ అన్నారు రైతు వేదిక అనాజిపురం లో ప్రపంచ మృతిక (నేల) దినోత్సవం 05 డిసెంబర్ 2024 నా మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన

సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ అధిక రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వాడకంతో నేల జీవరాసులు నష్టపోతున్నాయి, భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమిని అందించడానికి మనమంతా కృషి చేయాలని పచ్చిరొట్ట ఎరువుల అనగా జీలుగా,జనుము, పెల్లి పెసర వేసుకొని సారవంతతను పెంచుకోవచ్చని, అలాగే రైతులు వేసే పంటలకు వ్యవసాయ భూమిలో ఏ పోషకాలు ఎంత ఉన్నవి అని నిర్ధారించుకోవడానికి భూసార పరీక్ష చేసుకోవాలని చెప్పారు అలాగే మట్టి నమూనా సేకరణ విధానం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే.మురళి అలాగే అనాజిపురం రైతులు పాల్గొన్నారు ప్రపంచ మృత్తిక దినోత్సవం ను పెన్ పహాడ్ లోనే అన్ని క్లస్టర్లలో ఆయా వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించడం జరిగింది అని ఆయన తెలిపినారు...

## డ్రగ్స్ సైబర్ నేరాల పై అవగాహన సదస్సు



మునగాల న్యూస్ డిసెంబర్ 05, ( నిజం చెపుతాం )

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం ఆకు పాముల గ్రామ పరిధిలో ఉన్న బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సైబర్ నేరలపైన గంజాయి, డ్రగ్స్, మత్తుమందులపై పోలీస్ కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మునగాల ఎస్ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ సంప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గంజాయి, డ్రగ్స్, మత్తుమందులు, గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్, కళ్యాణ్ బృందం ఇన్చార్జి ఎల్లయ్య, గోపయ్య, గురు లింగం, కృష్ణ, చారి, నాగార్జున మరియు విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పై విజయోత్సవల సాంస్కృతిక సారథి కళాయాత్ర



తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 5 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి కేంద్రంలో. సంగేం. సింగారంతండా. రావులపల్లి. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ దయానందం. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. స్థానిక ఆర్ ఐ డి .గ్రామపంచాయతీ సెక్రటరీలు. శేఖర్. జగదీష్. శ్రీనివాస్. సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష . గ్రామపంచాయతీ సిబ్బంది మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎమర్జెన్సీ ని తలపిస్తున్న కాంగ్రెస్ పరిపాలన మాజీ జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య



పెన్ పహాడ్ డిసెంబర్ 05 నిజ%శీ% నిజం చెప్తా%శీ:

%రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ రోజులే గుర్తు వస్తున్నాయి అని పెన్ పహాడ్ మాజీ జడ్పీటీసీ మామిడి అమిత అంజయ్య అన్నారు గురువారం మండలంలోని అనంతారం గ్రామంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేసినందున నేడు హైదరాబాద్ లో ని కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లి న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అక్రమంగా అరెస్ట్ చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్లకు తరలించడం అప్రజాస్వామికంమని ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి మాజీ మంత్రులు హరీశ్‌రావు,జగదీష్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని మామిడి అనిత డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు పొదిలా నాగార్జున.బి.ఆర్ ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్.బి.ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిటేపు నారాయణ రెడ్డి. దండెం పల్లి సత్యనారాయణ గౌడ్. పాల్గొన్నారు

## ఘనంగా అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ వేడుకలు



అనంతగిరి డిసెంబర్ 05 నిజం చెపుతాం:

అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్థన మందిరము నందు పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు యొక్క ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు అయన మానవాలి కి చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన భక్తులకు అందచేశారు . పాస్టర్ రాజేష్ పాల్గొన్న భక్తులందరికీ ప్రేమవిందు ఇచ్చి గౌరవించారు ఇంకా ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్,కోదాడ మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ఆనంద్ రావిపాల్ ,హరిగోమ్స్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## చేనేత పద్మ సమైక్య జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావు నియమించారు



హుజూర్ నగర్ డిసెంబర్ 5 నిజం చెపుతాం

చేనేత పద్మ సమైక్యరిజిస్ట్రేషన్ నెంబర్ 946/2024 తేదీ గురువారం. నియామక ఉత్తర్వులు. హైదరాబాద్. విడుదలచేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు కొండ రామ మోహన్ నేత ఆదేశానుసారం మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాస్ వేణుగోపాల్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణానికి చెందిన బొడ్డు గోవింద రావు గత కొన్ని సంవత్సరాలుగా చేనేత సంఘాల్లో వివిధ హోదాల్లో పనిచేసినటువంటి అనుభవం ఉండటంవల్ల సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇవ్వటం జరిగింది. ఇట్టినియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది. కావున వారు చేనేత పరిరక్షణ కోసం పద్మశాలి జాతి చైతన్యం కోసం కృషి చేస్తారని అలానే పద్మశాలీల అందరిని కలుపుకొని పోయి పని చేస్తారని ఆశిస్తున్నాము. మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొండ రామమోహన్ నేత రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. పాల్గొన్నారు

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



హుజూర్ నగర్ డిసెంబర్ 5 నిజం చెపుతాం

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో నాసా ప్రాజెక్టుకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు నాసా కిట్లను గురువారం అందజేసి మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చదువుతూ ప్రయోగాలు చేయడం వల్ల విషయ పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. డీన్ నాసా ఇంచార్జ్ ఎరగాని సాయి కృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలిస్ ట్రాక్టర్ పై రైతులకు అవగాహన



పెన్ పహాడ్ డిసెంబర్ 4 ( నిజం చెపుతాం ): పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో సోలిస్ యానిమర్ లిమిటెడ్, కంపెనీకి సంబంధించిన సూర్యాపేట డీలర్ సంగీత్ రెడ్డి ఆధ్వర్యంలోడెమో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఇతర ట్రాక్టర్ల కంటే సోలిస్ కంపెనీ ట్రాక్టర్ వాడడం ద్వారా మైలేజ్, పికప్ విషయంలో మెరుగైన లబ్ధి పొందుతారని అన్నారు.అనంతరం మిగతా ట్రాక్టర్లతో సహ దిగుబడి పొలాలలో రైతుల ఎదుట వారి ట్రాక్టర్ తో దుక్కిదున్ని చూపించడం జరిగింది. అనంతరం రైతులకు భోజనం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులకు కంపెనీవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన కోపరేటివ్ బ్యాంక్ వెంకటయ్య



చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం.

నేరేడుచర్ల డిసెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సంఘ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి అధ్యక్షతన సంఘము నందు స్టాఫ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కొదమగుండ్ల వెంకటయ్య గారు 30.11.2024న ఉద్యోగ విరమణ పొందిన కారణముగా వారికి సంఘము తరుపున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సంఘ సభ్యులు తాళ్ళ రామకృష్ణ రెడ్డి పోరెడ్డి పద్మ రాంరెడ్డి దేవులపల్లి శంకరాచారి తాళ్ళ సురేష్ రెడ్డి కట్టా సత్యనారాయణ రెడ్డి నూకల వెంకట్ రెడ్డి వేముల జయమ్మ ప్రాంచీస్ కుసుమ శేఖర్ రెడ్డి సపావత్ భీక్య నాయక్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి సరిత నగేష్ సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్ ,రామచంద్రారెడ్డి సిబ్బంది నాగేష్ వెంకటేష్ రైతులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



కోదాడ, డిసెంబర్ 05(నిజం చెపుతాం)

కోదాడ మోతె మండలం సర్వారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఉప్పుల మల్లయ్య యాదవ్ కుమారుని వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల మధు యాదవ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్స్ మల్సూర్, టబిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గ%శీ% యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ భాయ్ కి ఘన సన్మానం



కోదాడ న్యూస్ డిసెంబర్ 05, ( నిజం చెపుతాం )

యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో కోదాడ నియోజకవర్గ%శీ% యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహమ్మద్ అజీమ్ భాయ్ 2,800 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి డెలిగేటి లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆధ్వర్యంలో అబ్దుల్ అజీమ్ బాయ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గెలుపొందిన అజీమ్ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, భారీ నీ టిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో, పార్టీ కొరకు హార్నిశలు కృషి చేయాలని సూచించారు. అనంతరం అజీమ్ మాట్లాడుతూ, ఆన్లైన్ లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన యువతీ,యువకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తూ, తను కోదాడ నియోజకవర్గానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని యువజన కాంగ్రెస్ యువ నాయకునిగా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు .ఇట్టి కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమరగిరి రంగారావు,బాజాన్, మునీర్, ఇమ్రాన్, సూరజ్, షరీఫ్ బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మట్టివార్షిక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల అవగాహన కార్యక్రమం

పెన్ పహాడ్ డిసెంబర్ 5 నిజం చెబుతాం

ప్రపంచ మట్టి వార్షిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గురువారం పెన్ పహాడ్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి యొక్క మార్గదర్శకత్వంలో మల్లా రెడ్డి యూనివర్శిటీ విద్యార్థులు, జిపిహెచ్ఎస్, పెన్ పహాడ్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఒక సమాచారాత్మక, సంభాషణాత్మక సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయుడు ఎన్.రవి అండతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ప్రపంచ మట్టివార్షిక దినోత్సవం సందర్భంగా, విద్యార్థులు పాఠశాలలో ఒక కిచెన్ గార్డెన్ ప్రారంభించారు, ఇది పాఠశాల విద్యార్థుల ద్వారా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో మట్టికి సంబంధించిన అవగాహన సెషన్ కూడా నిర్వహించారు, దాని ద్వారా విద్యార్థులకు మట్టి యొక్క ప్రాముఖ్యతను మరియు మట్టిని సంరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సెషన్ తరువాత, విద్యార్థులు వినోదభరితమైన ప్రశ్నోత్తరాలు, క్విజ్‌లో పాల్గొని, తమ జ్ఞానాన్ని పరీక్షించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు:కే. డేలీనా కే. స్నేహ కే. దివ్యశ్రీ పి. కీర్తన వి. లలిత.ఎం. దుర్గశ్రీ డి. హృతిక ఈ కార్యక్రమం విద్యార్థులను మట్టిని సంరక్షించడానికి ప్రేరేపించడం మాత్రమే కాకుండా, ప్రకృతిని సంరక్షించుకునే బాధ్యతను కూడా వారికి నేర్పించింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఏకలవ్య స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుండాల మండల పర్యటనలో భాగంగా గురువారం ముత్తాపురం ఏకలవ్య స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం అనంతరం పనులను పరిశీలించి పనులను తొరగా పూర్తి చేయాలని క్వాలిటీ విషయంలో చాలా జాగ్రత్త పాటించాలని నిర్మాణ ఇంచార్జి ని ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన మూతయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, రోళ్లగడ్డ మాజీ సర్పంచ్ అజ్మీరా మోహన్, పోలేబోయిన బాబురావు,మైనారిటీ మండల అధ్యక్షులు ఎస్ కె కాశీం, ఉప అధ్యక్షులు ఎస్ కె వాజీద్ పాషా, సుతారి చంటి, సోషల్ మీడియా సభ్యులు ఎం.కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

## - సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి.

భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోపనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్



చేశారు.ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ ,అంజలి, కుమారి,మమత,బాయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో మట్టి పరీక్షలు చేసుకోవాలి..




## - వ్యవసాయ శాఖ అధికారిని.. యస్. లావణ్య



చర్ల డిశంబర్. 5 (నిజం న్యూస్) మండల కేంద్రంలోని వేదిక లో గురువారం ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం. మండల వ్యవసాయ శాఖ అధికారిని ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు అందులో భాగంగా ఆమె మాట్లాడుతూ రైతులు వేసే పంటలకు వ్యవసాయ భూమిలో ఏ పోషకాలు తక్కువ ఉన్నాయి, ఏ పోషకాలు ఎక్కువ ఉన్నాయి అనేది మట్టి పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చు నని రైతులకు సూచించారుఅ రైతులు మట్టి పరీక్షా చేయించుకోవాలని తెలి పారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.డి.అఫ్రిద్మాట్లాడుతూ రైతులకు మట్టి నమూనా ఎలా సేకరించాలి అని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ ఓ. %ూ% రామకృష్ణ రైతులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ గ్యారెంటీల గారడి 6అబద్ధాలు. 66 మోసాలు...

## - కరపత్రాలు పంపిణీ, మోటార్ సైకిళ్ళ ర్యాలీ.

భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ గ్యారెంటీల గారడి. 6 అబద్ధాలు..66 మోసాలు. అనే పేరుతో ఉన్న కరపత్రాలు పట్టణంలో పంచడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ. ఆర్టీసీ. బస్ స్టాండ్ ఆవరణ నుండి యుబి రోడ్, మసీద్ సెంటర్, పాత మార్కెట్, సాయిబాబా గుడి, రామాలయం వీధి, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, ఐ.టీ.డీ.ఏ రోడ్ మీదుగా బస్ స్టాప్ సెంటర్ లో ముగిసింది.ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజాధర్మా,మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, మల్లి ఖార్జున్ ఖర్గే , మిగతా నాయకుల సమక్షంలో సోనియా గాంధీ, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల గురించి వాగ్దానాలు చేశారు అన్నారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఆర్థిక సహాయం,2 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ అంతా బూటకం అన్నారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన చదువుకుంటున్న అమ్మాయిలకు స్కూటీ ఇస్తాం అన్న హామీ కానీ, ప్రతీ నెల మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తాం అని చెప్పిన 1 లక్ష రూపాయలు కానీ,1 తులం బంగారం కానీ ఇంకా అందని ద్రాక్ష లాగానే మిగిలింది అని వాపోయారు.వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్, 10 లక్షలు రూపాయల దాకా ఉచిత వైద్యం,ఇళ్ళు లేని వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు ఇస్తాం అన్న హామీ, విద్యార్థులకు 5 లక్షలు రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తాం అన్న మోసపూరిత గారడీ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉన్న అధికారాన్ని కూడా నియంతృత్వ ధోరణితో విద్యార్థుల, రైతుల సమస్యలపై పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు ఎంతమాత్రం లేదు కావునా వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేసి దిగిపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి



వెంకటేశ్వర్లు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో డిసెంబర్ లో సేవా కార్యక్రమాలు

## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నేషనల్ జాయింట్ సెక్రటరీ షేక్ చాంద్ బిఆధ్వర్యంలో టేకులపల్లి నుండి ఆరుగురు సోదరీమణులు సఖి జాతీయ మహిళా మండలి లో జాయిన్ కావడం జరిగినది.సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులకు కొన్ని ముఖ్యమైన బాధ్యతలు అప్పగించడం జరిగిందిడిసెంబర్ 18 వ తారీఖున టేకులపల్లి లో పెద్ద ఎత్తున నేషనల్ జాయింట్ సెక్రటరీ షేక్ చాంద్ బి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగినదిడిసెంబర్ 31న రెండవ సంవత్సరంలో కి అడుగు పెడుతున్న సందర్భంగా న్యూ ఇయర్ సెలబ్రేషన్ తో పాటు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగినదిఈ కార్యక్రమంలో దిరిశాల ఉమా, అనికా గౌరీ,రాయల సంధ్య, రణబోతు ఉమా , గంగుల శ్రీదేవి, చెరుకునీడి నాగమణి,కల్వకుంట్ల శాంతి, షేక్ చాంద్ బి, సిరిపాలి నాగమణి, దుగ్గిరాల కోటేశ్వరి, కేశవపట్నం రాజ్యలక్ష్మి, వాకధాని రమాదేవి, పదిలం శేషారత్నం, మొగిలిశెట్టి వెంకటలక్ష్మి , ఉప్పుల విజయలక్ష్మి , గుగ్గిళ్ళ నాగమణి, కమల, అనసూయ, సరోజినీ, సంగీత, లక్ష్మీ ,తదితరులు పాల్గొన్నారు.




# నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు..

## .- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



చర్లడిసెంబర్ 5 (నిజం న్యూస్ ) ఏదిత సిపిఐ మావోయిస్టు పార్టీ పామిడి పిఎస్ బీజాపూర్ జిల్లా సతీష్ గడ్ (కె. వి. ఎంఎస్ ) సౌత్ బస్టాండ్ డివిజనల్ కమిటీకి చెందిన మడివి మంగ్లీ. ( 40)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ముందు గురువారం లొంగిపోయింది మడివి మంగ్లీ 2003 నుండి 2022 వరకు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేసింది. పార్టీ కె. ఎ. ఎం. ఎస్. ఇన్ చార్జ్ బాధ్యతలు అప్పగించింది. పాలగూ డెం.కొమ్మగూడ. ఇట్టగుడ మానెగట్టు. జూలేరులేరు గుడ. గ్రామాల్లో ఆర్టీసీ బాధ్యతలను కూకటి వెంకయ్య అలియాస్ వికాస్ డి. కె. ఎస్. జడ్. సి. తో పాటు చూడాలని పార్టీ నిర్ణయించింది మంగ్లీ పలు విధ్వాంస యాడోల్లో పాల్గొంది. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ వుండదని భావించి అమాయక ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చేయాలను గ్రహించిన మంగ్లీ మావోయిస్టు పార్టీ ని వీడి ఎల్లా పోలీసుల ఎదుటఆగిపోయినట్లు ఎస్పీ వెల్లడించారు. ఆమెకు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించటానికి కృషి చేసిందని తెలిపారు.

# టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లోటెంపుల్ జట్టు పై ప్రెస్ జట్టు విజయం

భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం మధ్యాహ్నం రామాలయం మరియు భద్రాచలం మీడియా జట్లకు మధ్య జరిగిన మ్యాచ్ లో మీడియా జట్టు అత్యధిక పరుగుల తేడాతో రామాలయం జట్టు పై ఘన విజయం సాధించింది.మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ యెంచుకున్నా మీడియా జట్టు నిర్ణీత 10 ఓవర్లు ముగిసే సరికి కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయాయి 174 పరుగుల భారీ స్కోర్ సాధించింది.. అనంతర%శీ% బ్యాటింగ్ కి దిగిన రామాలయం జట్టు లక్ష్య చేధనలో తడబాటుకు గురై 10 ఓవర్లలో కేవలం 103 పరుగులు మాత్రమే సాధించి ఘోర పరాభవం సవి చూసింది..ధీంతో భద్రాచలం మీడియా జట్టు 70 పరుగుల భారీ అధిక్యం తో గెలిచి సెమిస్ బెర్త్ కరారు చేసుకుంది.ఇక మ్యాచ్ లో కేవలం 22 బంతుల్లో 53 పరుగులు చేయడమే కాకుండ బౌలింగ్ లోను తన నైపుణ్యాన్ని చాటిన అన్వేష్ రెడ్డి కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ధక్కింది.ఈ సందర్భంగా జట్టు విజయం లో కీలక పాత్ర పోశించిన సభ్యులను అభినందించిన సీనియర్ రిపోర్టర్లు అనిల్ రెడ్డి,కుప్పాల నాగరాజు,మొగపు ఆనంద్,సలీం మరియు బంధు కిరణ్.



# ఐదు సర్కారీ కొలువులు సాధించిన యువకునికి ఘన సన్మానం

రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం)తెలంగాణా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సంఘ భవనం లో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సోరుపాక రాజశేఖర్ రావు ని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఒక్క నౌకరి కొట్టడమే అసాధ్యం అని అలాంటిది ఐదు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు.జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ మాట్లాడుతూ రాజశేఖర్ రావు కి గురుకుల ఉద్యోగాలు రెండు, జూనియర్ లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్, అలాగే గ్రూప్ 4, %=మీూా% లలో మొత్తం ఐదు ఉద్యోగాలు సాధించడం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని రాజశేఖర్ రావుని కొనియాడారు. యువత కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని రాజశేఖర్ రావు ను చూస్తే తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులురేవెల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాలాల నర్సింగ్, ఉపాధ్యక్షులు సురేష్, రంగన్న, ఐలన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం

## - సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి - ఏడిప తాతారావు

మణుగూరు,డిసెంబర్ 05(నిజం చెబుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రపంచ నేల (మృత్తిక ) దినోత్సవ సందర్భంగా గుట్ట మల్లారం రైతు వేదిక నందు రైతుల ఆధ్వర్యంలో..భూ సారా పరీక్ష నిమిత్తం మట్టి నమూనా సేకరణ గురించి, సమగ్ర ఎరువుల యాజమాన్యం,నేల ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఎడిఎ తాత రావు, ఎఓ రాహుల్ రెడ్డి, ఎఈఓ లక్ష్మణ రావు రైతులకి వివరించారు.రైతులు భూసారా పరీక్షలు తప్పని సరిగా చేసుకోవాలి, ఆ ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చెప్పట్టాలన్నారు.ఈ అవగాహనా కార్యక్రమం లో రైతులకు నేల ఆరోగ్యంగా ఉండటానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సెంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. భాస్వరం ఎరువును దుక్కి చివరి దశలో వేసుకోవాలి అప్పుడే పంట పోషక వినియోగం ఎక్కువగా జరిగి పంట వేరు వ్యవస్థ దృఢపడుతుంది అని



వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు.ఈ కార్యక్రమ%శీ% లో రైతులు తోటకూరి గోపయ్య,కుర్రి చలపతిరావు, బత్తుల శీను,మేడ




నాగేశ్వర్ రావు,బత్తుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని: ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో.. ప్రభుత్వ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్

(నిజం చెపుతా%శీ%). రామగుండం డిసెంబర్ 5. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) గోదావరిఖనిలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇంటర్మీడియట్ కమీషనర్ ఆదేశాల మేరకు, కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో.. అధ్యాపకుల, తల్లిదండ్రుల సమావేశాన్ని (పేరెంట్స్ మీటింగ్ ) నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ... ఇంట్లో తల్లిదండ్రులను,కళాశాలలో టీచర్లను విద్యార్థులు అనుసరిస్తారు.కాబట్టి మీరు ఇంట్లో,మేము కళాశాలలో వారికి మార్గదర్శకులుగా ఉండాలని తెలియజేశారు. విద్యార్థులను కళాశాలకు రెగ్యులర్ గా,పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం ఎస్ సీ.ఎస్ టీ.బీ సి, మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు అందిస్తున్నదని ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు హాజరై వారి ,వారి అభిప్రాయాలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీడి కనకయ్య, అధ్యాపకులు అబ్దుల్ రెహమాన్,కే శ్రీనివాస్ మంతెన శ్రీనివాస్, లైబ్రేరియన్ శంకరయ్య, గణికంటి శంకరయ్య, సతీష్,శ్రీనివాస్, జగదీశ్వరి,శ్రీ గోదా,ఎస్తేరు రాణి, శారద,కళారాధ, స్వప్న,శైలజ, రమాదేవి,రఫీ,అల్తాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్

(నిజం చెపుతాం). రామగుండం డిసెంబర్ 5.పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యం. డీ. నజీముద్దీన్ ఎన్నిక. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆశీస్సులతో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల మద్దతుతో, అధిక సభ్యత్వం చేపించే విజయం సాధించారు. ఎన్నిక ప్రక్రియలో కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది.అందులో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా కౌటం సతీష్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా ఒళ్లేపు సాయి కుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడిగా శ్యాం కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షుడిగా వాసు దేవ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఏరికి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చకుర్తి రమేష్, నల్లాల జ్యోతి ,అడపా సాయికిరణ్ వీరిని ఎన్నికల్లో ఎన్నుకోబడ్డారు.వీరిని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శాలువతో సత్కరించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ బలోపేతనం చేయాలని ఆదేశించడం జరిగిందకార్పొరేషన్, మండలాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి, పటిష్టం చేయాలని సూచించడం జరిగింది. యువజన కాంగ్రెస్ పదవులకు మమ్మల్ని ఎన్నుకున్న యూత్ కార్యకర్తలకి, సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి,వివిధ సంఘాల నాయకులకి, పేరుపేరునా ప్రతి ఒక్కరికి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# బీ టెక్ 2024. 25 మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక



ముఖ్యఅతిథి గా విచ్చేసిన ఎమ్మెల్యే.మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5, (నిజం న్యూస్ ). మహబూబాబాద్ పట్టణంలోని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన బీ టెక్ 2024 - 2025 మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్, మురళి నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులను ఉద్దేశించి మార్గ నిర్దేశం చేశారు. పాలేరు జేఎన్టీయూ కళాశాలకు ఏవిధంగానైతే నిధులను సమకూర్చారో అదే విధంగా మహబూబాబాద్ జేఎన్టీయూ కళాశాలకి నిధులను భూమిని మౌలిక సదుపాయాల కొరకు డాక్టర్ మురళి నాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు.జెఎన్టియుహెచ్ నోడల్ ఆఫీసర్ , యూనివర్సిటీ డి.ఈ.ప్రొఫెసర్ .అరుణకుమారి మాట్లాడుతూ ఉన్నత విద్యా అవకాశాల గురించి ఉన్నత శిఖరాలని విద్యార్థులు అధిరోహించడానికి వారి యొక్క ప్రణాళికని రచించుకొని దానికి తగ్గట్టుగా శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. బలరాం నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమించి బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమానికి బీటెక్ రెండవ మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాల టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ఎన్నిక



(నిజం చెపుతాం). రామగుండం డిసెంబర్ 5.పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యం. డీ. నజీముద్దీన్ ఎన్నిక. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆశీస్సులతో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల మద్దతుతో, అధిక సభ్యత్వం చేపించే విజయం సాధించారు. ఎన్నిక ప్రక్రియలో కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది.అందులో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా కౌటం సతీష్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా ఒళ్లేపు సాయి కుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడిగా శ్యాం కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షుడిగా వాసు దేవ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఏరికి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చకుర్తి రమేష్, నల్లాల జ్యోతి ,అడపా సాయికిరణ్ వీరిని ఎన్నికల్లో ఎన్నుకోబడ్డారు.వీరిని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శాలువతో సత్కరించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ బలోపేతనం చేయాలని ఆదేశించడం జరిగింది.కార్పొరేషన్, మండలాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి, పటిష్టం చేయాలని సూచించడం జరిగింది. యువజన కాంగ్రెస్ పదవులకు మమ్మల్ని ఎన్నుకున్న యూత్ కార్యకర్తలకి, సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి,వివిధ సంఘాల నాయకులకి, పేరుపేరునా ప్రతి ఒక్కరికి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించండి

## - రాయిశెట్టి ఉపేందర్ మాదిగ జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత



తొర్రూరు డిసెంబర్ 05(నీతో చెప్పుతాం)అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి అయిన విశ్వరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను వాడవాడ నా ఊరు ఊరు నా ఘనంగా నిర్వహించాలని జాతీయ అంబెద్కర్ అవార్డు గ్రహీత రాయిశెట్టి ఉపేందర్ మాదిగ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో ఉన్న అణగారిన పేద పీడిత వర్గాల ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు అంబేద్కర్ దేశంలో ఉన్న నిశ్చలమెట్ల కుల వ్యవస్థ మను ధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా పోరాటం చేసి మనుధర్మ ప్రతులను మంటల్లో కాల్చి నిమున వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు పరిత్యాపించి గొప్ప దార్శనికుడు బిఆర్ అంబేద్కర్ ఆయన యొక్క ఆలోచన విధానాన్ని నేటి విద్యార్థులు యువత అలవర్చుకొని ఆయన ఆశయం కోసం పోరాటం చేయాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అంతిమంగా రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇసుక మాఫియా వ్యక్తులపై చట్టరీత్య చర్య తీసుకోబడును



నరసింహుల పేట డిసెంబర్(04) నిజం చెపుతాం నరసింహుల పేట మండలంలో కొంతకాలం నుంచి జరుగుతూనే ఉన్నది ఎన్నిసార్లు వాళ్లని హెచ్చరించిన వాళ్ళ ఆగడాలు ఆగడం లేదు ఇసుక మాఫియాలకు కఠినమైన చర్య తీసుకోకపోతే ఇట్లు ఇసుక మాఫియా జరుగుతూనే ఉంటది ఎమ్మార్వో వాళ్లకు ఎంత హెచ్చరించిన జరుగుతూనే ఉంటది కాబట్టి పోలీస్ డిపార్ట్మెంట్కు అప్పగిస్తేనే ఇసుక రవాణా తగ్గుతుంది నిన్న రాత్రి వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ మరియు పోలీసులు సిబ్బంది వారు పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచటం జరిగింది, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు ఇసుక అక్రమ రవాణా చేసిన, ట్రెంచ్ లను ధ్వంసం చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించనైనది

# సీఎం సభను విజయవంతం చేసిన.. రామగుండం ప్రజలకి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

(నిజం చెపుతా%శీ%). రామగుండం డిసెంబర్ 5. పెద్దపల్లి జిల్లాలో... సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన పెద్దపెల్లి జిల్లా, వాసులకు ముఖ్యంగా రామగుండం ప్రజలందరికి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గోదావరిఖని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ లో.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లాకు ముఖ్యంగా రామగుండం నియోజకవర్గానికి దాదాపు 1500 కోట్ల,రూ. నిధులు కేటాయించిన, సీఎం రేవంత్ రెడ్డికి, అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, మంత్రి శ్రీధర్ బాబు లకు ధన్యవాదాలు తెలిపారు.



# మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా జరుపుల విజయ్ నాయక్



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ డిసెంబర్ 05 నిజం న్యూస్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బుధవారం వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మరిపెడ మండలం వీరారం బాల్య తండా గ్రామం జరుపుల తండా కు చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు జరుపుల విజయ్ నాయక్ గెలుపు పొందినట్లు తెలిపారు. విజయ్ నాయక్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క యువ ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న, అదేవిధంగా జిల్లా స్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో, మండల స్థాయిలో వివిధ స్థానాల్లో గెలిచిన యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న, అదేవిధంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆశీస్సులు అందించాలని వారికి నా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు. వారి ఆదేశానుసారం నిబద్ధతతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల సహకారంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకి పాటుపడతానని తెలుపుతున్న ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపినారు.

# వేములవాడ కేజీబీవీ కి రోడ్డు సౌకర్యం కల్పించి, ప్రహరీ గోడ నిర్మించాలి

## - ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

వేములవాడ డిసెంబర్ 5 (నిజం చెపుతాం( భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ వేములవాడలో ఉన్న కేజీబీవీ పాఠశాల రోడ్డు కమాన్ నుంచి దాదాపు మూడు కిలోమీటర్లు లోపలికి ఉందని కేజీబీవీ కి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం సరిగా లేదని రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని అదేవిధంగా పాఠశాల లోపలికి ఉండడం ద్వారా తల్లిదండ్రులు వెళ్లాలన్న రవాణా సౌకర్యం కూడా లేదని ప్రైవేట్ వాహనాల ద్వారా మూడు కిలోమీటర్లు వెళ్లాలని అత్యవసర సమయంలో రాత్రిపూట రావాలన్న ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని కనీసం పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విషపురుగులు వచ్చేటువంటి ప్రమాదం ఉందని అదేవిధంగా బయట వ్యక్తులు ,ఆకతాయిలు సైతం పాఠశాల చుట్టుపక్కలకు వెళ్లేటువంటి అవకాశం ఉందని అన్నారు అదేవిధంగా




ఇంకుడు గుంత లేకపోవడం వల్ల మురికి నీరు బయటకు పవెళ్లి ఈగలు, దోమలు వస్తున్నాయని తద్వారా విద్యార్థులు అనారోగ్యపాలయ్యే ఆకాశం ఉందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు స్పందించి కేజీబీవీకి రోడ్డు సౌకర్యం కల్పించి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కదారి శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు వెంటనే అందించాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్

వేములవాడ డిసెంబర్ 5 (నిజం చెపుతాం) వేములవాడ పట్టణ కేంద్రంలో గురువారం రోజున స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో చాలామంది నిరుపేదలు ఇల్లు లేకుండా ఉన్నారని వారందరికి వెంటనే లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారుగత ప్రభుత్వ హయంం నుండి డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని చాలా రోజులుగా సిపిఎం పార్టీ పేదల పక్షాన ప్రభుత్వాలపై పోరాటం చేస్తుందని అయినా గాని పాలక ప్రభుత్వాలకు పేదల మీద ప్రేమ కలగడం లేదని అన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు స్పందించి గత ప్రభుత్వ హయాంలో బస్సు డిపో దగ్గర ఉన్న అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూమ్ లను వాడుకలోకి తీసుకొచ్చి నిర్మించి పేదలకు ఇవ్వాలని అన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూములు శిథిల వ్యవస్థకు వచ్చాయని అయినా గాని వాటిని




పట్టించుకున్న నాథుడే కరువయ్యారని మండిపడ్డారు వెంటనే వేములవాడ పట్టణంలో ఇల్లు లేని దాదాపు 3 వేల మంది పేదలకు మొదటి దశలోనే ఇల్లు కట్టించి వారిని ఆదుకోవాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ( సిపిఎం) ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, నాయకులు చిలుక బాబు, సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం



వేములవాడ డిసెంబర్ 5 (నిజం చెపుతాం) వేములవాడ పట్టణం మహాలక్ష్మి వీధికి చెందిన ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ ఈరోజు రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించినటువంటి పెద్దలు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శీనన్న కి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు మాకు సన్మాన కార్యక్రమం చేసినటువంటి మహాలక్ష్మి వీధి చెందినటువంటి ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు అన్నారు రైతులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉండి ఆ కష్టాన్ని తీర్చే బాధ్యత వాది అని వారన్నారు.

# మరిపెడ శివాలయం లో మహా అన్నదానం ( భిక్ష )



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ డిసెంబర్ 05 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నసంతర్పణ భిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు శ్రీ శే మూడు శాంతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మూడు శ్రీ కుమార్ భార్య సునీత మనవళ్ళు 150 మంది శివ స్వాములు అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురు స్వాములు నీలం పుల్లయ్య, బాలానాగు నాగరాజు, వెంకంపహాడ్ శ్రీను, కొమ్మానబోయిన బిక్షం కేసోజు వేణు, డోజర్ బిక్షం, జాటోత్ వెంకటేష్, బానోతు విజయ్ కుమార్, కుసుమ విక్రమ్, ప్రతాప్ అని నాగరాజు, బానోతు శ్రీ కుమార్, బానోతు ఉదయ్, ఇస్లావత్ సుధాకర్, వెంకట్రాం, భానోతు అఖిల్, శివస్వాములు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలి



తొర్రూరు డిసెంబర్ 05 (నిజం చెప్పుతాం) కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డి తెలిపారు.కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమంలో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని తొర్రూరు పట్టణం, నైనాల గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఎమ్ఓ మాట్లాడుతూ..కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు.లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చన్నారం వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మిర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చన్నారు.ఈనెల 15 వరకు తోరూర్ డివిజన్ పరిధిలో కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు శారద, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ

## - ఆవునూరి దయాకర్ రావు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి



రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 5 (నిజం చెపుతాం) సిరిసిల్ల అడాక్ కమిటీ సభ్యులు తీగల శేఖర్ గౌడ్ సిరిసిల్ల పట్టణంలో 24,26,27,28 వార్డు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ మాట్లాడుతూ 22 సంవత్సరాల నుండి అధికారంలో లేకపోయినా ప్రజల నుండి తెలుగుదేశం పార్టీకి ఆదరణ తగ్గలేదని రానున్న రోజుల్లో తప్పకుండా అధికారంలోకి వచ్చిప్రజలకి సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ అందిస్తుంది అని అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల భీమా వస్తుందని అన్నారు.యువతకు ఉపాధి కల్పన, ఎన్టీఆర్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ తరుపున నాణ్యమైన విద్యను అందించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఆడేప్ లక్ష్మీనారాయణ, మ్యాన వెంకటేశం,బింగి వెంకటేశం,గజ్జె అశోక్,మనోహర్ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఇన్నారం సాగర్



వేములవాడ డిసెంబర్ 5 (నిజం చెపుతాం) యువజన కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఇన్నారం సాగర్ ఎన్నికయ్యాడు. రెండు నెలల క్రితం ఆన్లైన్ లో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు బుధవారం వెలువడగా సాగర్ తన సమీప ప్రత్యర్థిలపై భారీ మెజారిటీతో విజయం సాధించాడు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువకులకు ధన్యవాదాలు తెలిపాడు. ముఖ్యంగా తన గెలుపులో కీలక పాత్ర పోషించి తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాగర్ కు నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# విద్యార్థుల వ్యాయామం,క్రీడలు దినచర్యలో భాగం

## - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 05 (నిజం చెపుతాం)గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడోత్సవాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడాప్రాంగణంలో జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. వసతిగృహ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ ఛార్జిలను, కాస్మెటిక్ ఛార్జిలను 40 శాతం పెంచిందన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడాలకు ప్రధానత్య ఇస్తుందన్నారు. క్రీడాలు ఆడడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. వసతి గృహ అంతర్గత క్రీడా పోటీలలోనే కాకుండా ప్రభుత్వం, అసోసియేషన్ లు నిర్వహించనున్న మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. దీనికొరకు సి.యం. కప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వనపర్తి జిల్లా లోని వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలలో బీసి వసతి గృహల జిల్లా ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ పాఠశాల, కళాశాలలకు చెందిన 320 మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు పందెం క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థులు చురుగ్గా ఉండటానికి మంచి ఆహారం తో పాటు ప్రతిరోజూ వ్యాయామం అవసరమని, మంచి ఆహారం కొరకు అన్ని వసతి గృహాల్లో విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, నాణ్యమైన భోజనం కొరకు ఈ కమిటీ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా అధికారి సుబ్బారెడ్డి,క్రీడల,యువజన శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, డీపీఆర్వో సీతారాం,పీడీ శ్రీకాంత్, పిఈటీలు



వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నివారించే 100 రోజుల కార్యాచరణ

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 05 (నిజం చెపుతాం)2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వనపర్తి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు గురువారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువారం హైదారాబాద్ నుండి వచ్చిన రాష్ట్రస్థాయి నిపుణులు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ సూపర్వైజర్లకు 100 రోజుల్లో క్షయ వ్యాధి గ్రస్తులను ఏవిధంగా గుర్తించాలి, వైద్య పరీక్షలు, వైద్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. 2025 మార్చి, 24 వరకు దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల. కార్యాచరణ చేపట్టిందన్నారు. డిసెంబర్ 7 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది గట్టిగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, ఉప వైద్య అధికారి డా .బి. శ్రీనివాస్, క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా.



సాయినాథ్ రెడ్డి, డబ్ల్యు.హెచ్.ఒ స్టేట్ కన్సల్టెంట్ డా. మహేష్,డా. భాను కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు వందశాతం గ్రౌండింగ్ చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 05 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21న వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన యం.ఎస్.యం.ఈ, పి.యం. ఈ .జి.పి, స్టాండ్ అప్ ఇండియా, ముద్ర, ప్రధానమంత్రి విశ్వకర్మ, సంక్షేమ శాఖలకు సంబంధించిన సబ్సిడీ రుణాలు, పి.యం స్వనిధి లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అందువల్ల ఆయా పథకాల కింద 2019 నుండి దరఖాస్తు చేసుకొని మంజూరు చేయని దరఖాస్తు దారులకు రుణాలు మంజూరు చేసి చెక్కులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి అన్ని రుణాలు గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. ఒక్కో బ్యాంకుకు నిర్దేశించిన



లక్ష్యాలు, సాధించిన లక్ష్యాల పై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాలు వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, నాబార్డ్ డి డి యం షణ్ముఖ చారి, సి.జి.టి.యం.ఎస్.ఈ మూర్తి, పి.డి డిఆర్డిఏ ఉమా దేవి, బ్యాంక్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

## - అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 05 (నిజం చెపుతాం)గురువారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అవసరమైన టార్పాలిన్ కవర్లు పిపిసిల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.



# సీఎం కప్ పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాకు పేరు తీసుకురావాలి

## - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 ( నిజం న్యూస్)సీఎం కప్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో రెవెన్యూ కలెక్టర్ అధ్యక్షతన సీఎం కప్ కి సంబందించిన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో రెవెన్యూ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తాయిలో ఉన్న క్రీడాకారులు, యువత ను ప్రోత్సాహించడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారని, వాటిని ఉపయోగించుకుని గ్రామపంచాయతీ, మండల, జిల్లాలో రాణించి, రాష్ట్రస్తాయి లో పాల్గొని నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని బేన్ షాలమ్ అధికారులను ఆదేశించారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూగ్రామపంచాయతి, మండల్ లెవెల్ లో ఆరు క్యాటగిరిలలో క్రీడా పోటీలు నిర్వహిస్తారని,జిల్లా లెవెల్ లో 20 క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 36 క్రీడ అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని, ఈ నెల 7,8 తేదీలలో గ్రామీణ ప్రాంతాలలో, 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16, నుండి 21 వరకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు అందరు కూడా సీఎం కప్ కి సంబందించిన ఆన్ లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ చేయించుకున్న వాళ్ళు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ఆర్డీవో రామచందర్, డిఆర్డిఓ మొగులప్ప, జెడ్పి సీఈవో జ్యోతి, డి ఈ ఓ



గోవిందరాజులుఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి...

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 ( నిజం న్యూస్)విద్యార్థులుచదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. వాలీబాల్ లో జాతీయ స్థాయికు కు ఎంపిక అయిన గుండుమల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కె. లావణ్య వాలీబాల్ కోచ్ ఎండి. సాదిక్ లు బుధవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ లోని చేగుంట లో రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని, జాతీయస్థాయిలో ఈనెల 7తేది నుండి 16 తేది వరకు ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటుందని కోచ్ సాధిక్ తెలిపారు. ఎస్పీ విద్యార్థిని, విద్యార్థి తండ్రి నగేష్ ను కోచ్ ఎండి సాధిక్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. విద్యార్థిని జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఎస్పీ ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని అలాగే రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో క్రీడలలో పాల్గొనాలని ఎస్పీ తెలిపారు.



# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జమ్మి మల్లేష్

రేవల్లి మండలం రిపోర్టర్ 05 (నిజం చెపుతాం) రేవల్లి మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీర్కపల్లి గ్రామానికి చెందిన జమ్మి మల్లేష్ సమీప ప్రత్యర్థి అయిన శ్రీనివాస్ మీద 328 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు నాకు ఓటు వేసి గెలిపించిన యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్న. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.



# ఇంటింటికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 5 గురువారం (నిజం చెబుతాం) గోపాల్ పేట్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన బాధితురాలు గుజ్జుల ఎల్లమ్మ భర్త గుజ్జులా బక్కయ్య రు.6000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యాశీలా రెడ్డి ఆదేశాల మేరకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గారికి, ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్ననూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధీరమాల్లు యాదవ్,సత్యన్న,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి కప్ 2024 ఏర్పాటుకు సమావేశం

రేవల్లిమండల రిపోర్టర్ 05 (నిజం చెబుతాం ) మండల పరిషత్ కార్యాలయం రేవల్లి నందు ముఖ్యమంత్రి కప్-2024 కప్పు గురించి ఎంపిడీఓ, ఏమ్ ఆర్ ఓ, ఎంఈఓ, ఎస్ ఐ, హెచ్ఎం సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశానికి మండలం నందు అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. గ్రామస్థాయిలో 7/12/2024 %శీ% 8/12/2024 రెండు రోజులు ఆటల పోటీలు నిర్వహించుటకు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించడమైనది. మరియు తేదీ 10/12/2024 నుండి 12/12/2024 మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని రేవల్లి మండల ఎంపిడిఓ నర్సింహా రెడ్డి తెలిపారు



# హరీష్ రావు అక్రమ అరెస్టు



## - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 05 (నిజం చెపుతాం)ప్రతిపక్షనేతగా అనుక్షణం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో హరీష్ రావుని పరామర్శించి తన సంఘీభావం తెలియజేసారు. పాడికౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తీసుకోనందుకు బాధ్యతగల ఎం.ఎల్.ఎ గా పోలీస్ అధికారులను ప్రశ్నిస్తే అతని అరెస్టు చేయడం ఏమిటి అని ఖండించి కౌశిక్ రెడ్డి కి సంఘీభావం తెలియజేయడానికి వెళ్లిన హరీష్ రావును కనీస విలువ లేకుండా నెట్టుకుంటూ దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే అసహనానికి గురై ప్రజల తరఫున నిలబడి ప్రశ్నిస్తున్న హరీష్ రావు ని,కె.టి.ఆర్ ని ఏట్లయిన అరెస్టు చేసి తను పైశాచిక ఆనందం పొందాలని ప్రయత్నిస్తున్న రేవంత్ రెడ్డి చర్యలను తొప్పికొడతామని హెచ్చరించారు. రాష్ట్రములో తుగ్లక్ పాలన,తిరోగమన పాలన కొనసాగుతున్నదని సంక్షేమ పథకాలకు కోత విధించి,కె.సి.ఆర్ చెప్పట్టిన అభివృద్ధి పథకాలను రద్దు చేస్తూ రోజుకో అనాలోచిత ప్రకటనలు చేస్తూ మళ్ళీ వాటిని రద్దు చేస్తూ ప్రజలలో చులకన భావం పొంది రాష్ట్ర అభివృద్ధిని తిరోగమన దిశలో నడుపుతున్నారని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. భారతదేశ రాజకీయాలలో 12నెలలో ఇంత వ్యతిరేకత మూటగట్టుకోవడంలో రేవంత్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని ఎద్దేవా చేశారు. వెంటనే అక్రమ అరెస్టు నుండి హరీష్ రావు ని విడుదల చేయాలని కౌశిక రెడ్డిపై అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా దివ్యాంగ దినోత్సవ వేడుకలుజిల్లా సెక్టోరియల్ అధికారి



చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 5(నిజం చెపుతాము )ఈరోజు చెన్నారావుపేట మండలం లోని ఎం.ఆర్.సి.కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలను మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు జిల్లా సెక్టోరియల్ అధికారి కుడికాల సుభాష్ మరియు ఎం.పి.డి.ఓ.నల్లా శ్రీవాణి ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సుభాష్ మాట్లాడుతూ విద్యాశాఖ తరుపున అందిస్తున్న కృత్రిమ పరికరాలు ,ఫిజియోథెరపి,స్పీచ్ థెరపీ మరియు దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న ఆలవెన్స్ లు గురించి వివరిస్తూ దివ్యాంగ విద్యార్థుల క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎం.పి.డి.ఓ.నల్లా శ్రీవాణి మాట్లాడుతూ దివ్యాంగా విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి మరియు సదరం క్యాంప్ లు ,సదరం సర్టిఫికెట్ లు పొందడం లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని అలాగే దివ్యాంగ విద్యార్థులకు పింఛన్లు రావడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే ప్రతి నెలలో జరిగే ఫిజియోథెరపి క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కుడికాల సుభాష్,ఎం.పి.డి.ఓ. నల్లా శ్రీవాణి , ఎం.ఈ.ఓ.బైరి సరళ , చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.రాజేష్,ఐ.ఈ. ఆర్.పి. రాము మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్,స్వప్న, యాదగిరి సీఆర్పీ లు సంపత్, బాలు,శిల్ప,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా గుగులోతు రమేష్ నాయక్





వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 5 నిజం చెప్పుతా%శీ%సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గూగుల్ రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో సంగెం మండల యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరకాల శాసన సభ్యులు ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డిని కలవడం జరిగింది.సంగెం మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గూగుల్ రమేష్ నాయక్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు గుండేటి రాజకుమార్ బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పల కవిత యూత్ కాంగ్రెస్ సంగెం మండల నాయకులు గుండేటి శ్రీకర్ ఆగపాటి రామకృష్ణ మాజీ జడ్పిటిసి వీరమ్మ జనరల్ సెక్రెటరీ కందికొండ సన్నీ వైస్ ప్రెసిడెంట్ భరత్ గౌడు ఎట్లా చందు పటేల్ అశోక్ నాయక్ దేవేందర్ నాయక్ యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 5 నిజం చెబుతాం వరంగల్ జిల్లా ధర్మారం రైల్వే గేటు సమీపంలో రైలు ఢీకొని దుగ్గొండి మండలం బంధం పల్లి గ్రామానికి చెందిన పల్లం సంజీవరావు అరవై ఎనిమిది సంవత్సరాల వయసు మృతి చెందాడు ప్రమాదవ శత్ జరిగిందా ఆత్మహత్య చేసుకున్నాడు అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చెరుకుపల్లి.నరేందర్,

## - బయ్యారం మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండ నాగరాజు
## -కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా తమ్మిశెట్టి వెంకటపతి.



బయ్యారం:డిసెంబర్. 05.(నిజం చెపుతాం )బయ్యారం కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు బయ్యారం మండలానికి చెందిన వారు ఎంపిక కావడంతో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీలో బుధవారం పదవుల పంట పండింది.ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా చెరుకుపల్లి నరేందర్ ఎన్నిక కావడం జరిగింది. కొత్తగూడెం డివిజన్ నుండి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా తమ్మిశెట్టి వెంకటపతి ఎన్నిక జరిగింది.మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా మండా నాగరాజు ఏక గ్రీవంగా యూత్ నాయకుల ఓట్లు ద్వారా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో నూతన ఉత్తేజంతో ఇల్లందు ,కొత్తగూడెం నియోజకవర్గ లో పార్టీ అభివృద్ధికి పని చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను గ్రామ, గ్రామాన చాటి చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతను ప్రతి పల్లెకు ,ప్రతి ఓటరుకు వివరిస్తామని తెలిపారు. వీరి ఎన్నిక పట్ల రైతు సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.మా విజయానికి సహకారం అందించిన శ్రేయోభిలాషుల కు ,ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు.

# క్రీడలు శారీరక వికాసం తో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుంది

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబరు5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గురువారం జిల్లా కేంద్రం లోని తంగేడు మైదానం లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్నీ ప్రారంభించినారు. కలేక్టర్ క్రీడాకారుల తో కలసి క్రికెట్ ఆడి అలరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి 8 వ తేది వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అందులో భాగంగా ఈ రోజు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. క్రీడలు శారీరక వికాసం తో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయితీ ల పరిధిలో 7, 8 వ తేదిలలో , మండల పరిధిలో 10 నుండి 12 వరకు, జిల్లా పరిధిలో 16 నుండి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని సీఎం కప్ 2024 లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్ లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండార్ పల్లి లో కబడ్డీ మరియు ఏటూర్ నాగారం లో హ్యాండ్ బాల్ క్రీడల లో తంగేడు మైదానం లో క్రికెట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఇంచార్జీ తుల రవి, క్రికెట్ కొచ్ ఇన్‌చార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి.జనార్దన్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార స్వామి, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు,



విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయాలుగా మారిన గురుకుల పాఠశాలలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతం) డిసెంబర్ 5: భారత రాష్ట్ర సమితి కార్య నిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామ రావు ఆదేశాల మేరకు బి.ఆర్.యస్.వి గురుకుల బాట కార్యక్రమం లో భాగంగా జయశంకర్ జిల్లా ఇంచార్జ్ మోటపోతుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు బీసీ,యస్ సి,యస్ టి, మైనార్టీ హాస్టల్ పాఠశాలలను సందర్శించారు. ప్రదానంగా విద్యార్థులు పలు సమస్యలు ఎదుర్కుటున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య ఉడికిఉడకని భోజనం డ్రైనేజీ సమస్య వాష్ రూమ్ ల కొరతతో ఇబ్బందులు పడుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రాష్ట్రంలో గురుకుల పాఠశాల విద్యను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 50 మంది విద్యార్థులను బలి తీసుకున్నారనీ అన్నారు. అదేవిధంగా 800 మంది విద్యార్థులకు పైగా ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రుల పాలయ్యారని విమర్శించారు. గురుకుల పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు సమస్యల నిలయాలుగా మారి విద్యార్థులను బలి తీసుకుంటున్నా స్వయానా విద్య శాఖ మంత్రిగా ఉన్న రేవంత్



రెడ్డి నిమ్మకు నీరేతినట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గురుకుల బాట కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతపోతుల రమేష్ గౌడ్ (ఓయు), బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పగడాల రామ్ (ఓయు), జిల్లా నాయకులు అమృత అశోక్ కురుమ, సెగ్గం దినేష్, బడితేల కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ

తొర్రూర్ డిసెంబర్ 05 (నిజం చెప్పుతాం) పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ,ఈ ఏడాది కాలంలో వారు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆరోపించారు.పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభాపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అయిన పాలకుర్తి తొర్రూరు కేంద్రాలలో100 పడకల పెంపుదల వంటి అంశాల్లో మోసం,నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సబ్ ట్రెజరర్ కార్యాలయము అలాగే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయితీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం శోచనీయమన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు నియంతృత్వ పాలనపై విసుగు చెందిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు



కాంగ్రెస్ పార్టీ కి అవకాశం కల్పించారు అని,కేవలం ఏడాదికే ప్రజల విశ్వాసం కోల్పోవడం వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.పాలకుర్తి ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరు కొనసాగిస్తుందని, హామీల అమలు పై ప్రజలను భాగస్వాములను చేసి ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, కాగు నవీన్,నూకల నవీన్,కొండ యాకన్న, నర్కుటి ఛలపతి రాజ్, పప్పు శెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ, నడిగడ్డ సందీప్, శివ గణేష్,తాటి జగదీష్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు కోట్ల రూపాయల ఆదా

## - జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ములుగు బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమానికివరంగల్ -2 డిపో మేనేజర్ జ్యోష్ణ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకం అమలు చేశామని, ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించు కోవడం ద్వారా 3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో ఏటూర్ నాగారంలో బస్ డిపో మంజూరు కావడమే కాకుండా ములుగు జిల్లా




కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని అన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, రాష్ట్రంలోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 5: ధర్మ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు డీఎస్పీ అధినాయకులు విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సి, ఏస్టి %ఉ% ఈబీసీ ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు మరియు మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో లకు వినతిపత్రాలు అందించిన పిదప ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టింది..మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి దీక్షను నాధుని సత్యనారాయణ చంద్రగిరి శంకర్లు చిను ప్రారంభించారు ధర్మ సమాజ్ పార్టీ ప్రధానమైన డిమాండ్లు: ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి. ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూల్ మరియు కాలేజ్ ని నిర్మించాలి. ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ని నిర్మించాలి. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి. అర్హులైన అందరికీ సాగునీటి సౌకర్యం తో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. అర్హులైన అందరికి 200 గజాల స్థలంతో 4 గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి అని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, జిల్లా నాయకులు పుల్ల అశోక్, దూడపాక రాజు, పంగ మహేష్, దూడపాక శ్రీకృష్ణ మరియు పుల్ల తిరుపతయ్య పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేదే లేదు

## - ములుగు బీఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న.
## - అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.



ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పేరుకే ప్రజాపాలనని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలపై, దౌర్జన్యంగా కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం పెట్టే కేసులకు అదిరింది బెదిరేది లేదని లిములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. హరీష్ రావు ని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు !పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు !పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు !గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు !ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు,ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు ,ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు !మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం,తక్షణం విడుదల చెయ్యాలి అని భూక్య జంపన్న అన్నారు.

# యువజన కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

## - అధ్యక్షులు బట్టు కరుణాకర్...



జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 5 (నిజం చెప్పుతాం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ , నా విజయం కోసం కష్టపడిన నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు విద్యార్థి విభాగం కార్యకర్తలకు, ఈ ఎలక్షన్లు ఆషామాసి ఎలక్షన్లు కాదని చెప్పుకుంటూ 50 రోజులు నిద్రాహారాలు మాని తిని తినకుండా అహర్నిశలు కష్టపడితే గాని ఈ విజయం దక్కలేదని చెప్పుకుంటూ 563 ఓట్ల మెజార్టీతో గెలవడం జరిగిందని వివరించారు. నా విజయానికి కష్టపడిన నాతోటి మిత్రులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఈ విజయం నా ఒక్కడిదే కాదు అందరిదీ అని చెప్పడం జరిగింది.నాకు సహకరించిన జిల్లా సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ గద్దెబాబు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 3 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ పరిధి స్తంభంపల్లిలో ఓరుగల్లు వారి యర్స్ యూత్ సభ్యులు క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ యూత్ సభ్యులు చదువుతోపాటు క్రీడ రంగంలో కూడా రాణించాలని తెలుపుతూ క్రికెట్ టోర్నమెంటులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఆట ఆడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్ సీనియర్ నాయకులు లక్కి డే రామారావు బొమ్మగాని శ్రీనివాస్ ఇంత అధ్యక్షులు బెంబేరి సందీప్ యూత్ సభ్యులు వెంకటేష్ వల్లెపు నాగరాజు పూలే పల్లె పరుశురాం మేకల శివ శ్రీకాంత్ రమేష్ యూత్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శివ సాయి వాటర్ సొల్యూషన్ షాపును ప్రారంభించిన దొంగల చెన్నమల్లు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 3 నిజం చెపుతా%శీ% వరంగల్ కిల్లా వరంగల్ మండలం 17 డివిజన్ గాడేపల్లి గ్రామానికి చెందిన దొంగల బిక్షపతి కోమల కుమారుడు అజయ్ కుమార్ వరంగల్ జెపిఎన్ రోడ్డు చౌరస్తాలో శివ సాయి వాటర్ సోల్యూషన్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది. షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ యాదవ వర్తక సంఘం జిల్లా అధ్యక్షులు మరియు వరంగల్ ఫుడ్స్ మార్కెట్ అసోసియేషన్ సెక్రెటరీ దొంగల చెన్నమల్లు శివ సాయి వాటర్ సొల్యూషన్ షాపును ప్రారంభించడం జరిగింది.

# బుగ్గారం మండల యూత్ అధ్యక్షుడిగా సిగిరి అంజిత్ కుమార్



డిసెంబర్ 5 బుగ్గారం( నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్ష పదవికి ఆన్లైన్ ఎన్నికలు జరగగా ఇద్దరు అభ్యర్థులు పోటీ చేయగా పత్యార్థి రెంటం శ్రీధర్ పై సిగిరి అంజిత్ కుమార్ 213 పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి అంజిత్ కుమార్ ని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మొబైల్ వాహనాన్ని ప్రారంబించిన విద్యుత్ ఎస్.ఈ. సంజీవరెడ్డి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 ( నిజం న్యూస్) నారాయణపేట పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు త్వరితగతిన విద్యుత్ సమస్యలు నివారించేందుకు ఈ శాఖ సి.ఎం.డి. ముషారఫ్ అలీ చోరవతో జిల్లా కు మొబైల్ వాహనం రావటం జరిగిందని ఎస్.ఈ. సంజీవరెడ్డి తెలిపారు. ఈ వాహనాన్ని బుధవారం స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి ప్రారంబించారు. అకాస్మాత్తుగా వచ్చే ప్రకృతి విపత్తులు వల్ల వచ్చె ఈదురుగాలులకు విద్యుత్ అంతరాలు ఏర్పడినప్పుడు వెంటనే నివృత్తి చేసేందుకుగాను ఈ మొబైల్ వాహనం ఉపయోగపడుతుందని ఎస్.ఈ. సంజీవరెడ్డి తెలిపారు. ప్రజలకు అంతరాయాం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేందుకు ఈ వాహనం తోడ్పడు తుందని ఎస్.ఈ .అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. శ్రీనివాస్, ఏడిఈ శ్రీనివాస్, ఎం.ఆర్.టి. ఏఈ అశోక్, ఎం.ఎన్.పి. ఏఈ విజయభాస్కర్, నారాయణపేట ఏఈ. మహేష్ గౌడ్, జెఏఓ గోవింద్, నూనె. రఘు, విద్యుత్ జిల్లా కాంట్రాక్టర్ ల అధ్యక్షుడు పోలెమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మహమ్మద్ బాబా



మాడ్గుల డిసెంబర్ 05 (నిజం చెప్పుతాం): మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ బాబా 200 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. గతంలో కాంగ్రెస్ కార్యకర్తగా మండలంలో పనిచేసిన మహమ్మద్ బాబా గత నాలుగు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన యువజన ఎన్నికల బరిలో నిలిచి బుధవారం వెల్లడించిన ఫలితాలలో ఆయన ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇర్విన్ లో అయ్యప్ప పూజలో పాల్గొన్న అనంతరం మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన మహమ్మద్ బాబాను శాలువాతో సత్కరించి అభినందించినట్టు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, సూదిని శేఖర్ రెడ్డి, సూదిని వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మారమోని శ్రీశైలం యాదవ్ గెలుపు



శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 ( నిజం చెపుతాం ) : - ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓబీసీ ఉపాధ్యక్షుడిగా మారమోని శ్రీశైలం యాదవ్ గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసి తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలు, యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని పేర్కొన్నారు. అలాగే, నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులకు వీలైనంత మేరకు ఆర్థిక సాయం అందించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ పదవి ద్వారా వచ్చిన అవకాశంతో యువత, నియోజకవర్గ ప్రజల బాగు కోసం పనిచేసేలా ముందుకెళ్తానని వివరించారు.

# కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి పగడాల రవి



మాడ్గుల డిసెంబర్ 05(నిజం చెపుతాం) తెలుగుదేశం పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో కలిసిమెలిసి తిరిగిన తమ చిరకాల మిత్రుడు కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశీర్వాదంతో కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ గా సంజీవ యాదవ్ సతీమణి వావిళ్ళ ఉమా మనీలా బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని మాడ్గుల మాజీ జెడ్పిటిసి పగడాల రవి అన్నారు. బుధవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ దంపతులను వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా ఆయన కలసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్వారితోపాటు విలేకరులు గోసుల వెంకటేష్ యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కమలా నగర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 05(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కమలా నగర్లో డబుల్ బెడ్రూం ఇళ్ల పథకంలో 44 మంది లబ్ధిదారుల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది ఈ లబ్ధిదారులు తమ సొంత ఇళ్లు ఖాళీ చేసి అద్దె ఇళ్లలో ఉంటున్నారని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు తెలంగాణ దేవాదాయ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంచార్జి మంత్రి పొన్నాల ప్రభాకర్ చేతుల మీదుగా పట్టాలు (ఆస్తి పట్టాలు) అందుకోవడంతో వారి సహనం ఈరోజు ఫలించింది హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు లబ్ధిదారులకు పట్టాలు అందేలా చేయడంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు ఆయన నిర్విరామ కృషిని గుర్తించిన లబ్ధిదారులు ఆయనను శాలువాతో సత్కరించి మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమలా నగర్ వాసులు, రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ని అక్రమ నిర్బంధం.






శేరిలింగంపల్లి,డిసెంబర్05(నిజం చెపుతాం ):- గచ్చిబౌలి కొండాపూర్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళిన గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ని అక్రమంగా అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న పోలీసులు.గచ్చిబౌలి కొండాపూర్ పాడీ కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత.పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకున్న హరిష్ రావు.పోలీసులతో వాగ్వాదంతో ఉద్రితంగా మారిన అరెస్ట్.గేటు దుకి లోపలికి వెళ్లిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు గేటు తేరవాలని నినాదాలు చేసిన కోత్త ప్రభాకర్ రెడ్డి.హరిష్ రావు అరెస్టు చేసి లోపలి నుంచి బయటకు వచ్చే సమయంలో గేటు వద్ద అడ్డుకున్న బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు. పోలిస్ వాహనాన్ని పోనియ్యకుండా తివ్రంగా అడ్డుకున్న బిఅర్ఎస్ నాయకులు.హరిష్ రావు,శంభిపూర్ రాజు,కోత్త ప్రభాకర్ రెడ్డి జగదీష్ రెడ్డి లను అరెస్టు చేసి గచ్చిబౌలికి తరలించిన పోలీసులు.పాడి కౌశిక్ రెడ్డి ని అదుపులోకి తిసుకున్న బంజారాహిల్స్ పోలీసులు.ఇంటి నుంచి పాడి కౌశిక్ రెడ్డిని తరలించిన బంజారాహిల్స్ పోలీసులు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



మాడ్గుల డిసెంబర్ 5 (నిజం చెపుతాం)జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మాడ్గుల ఇన్ స్పెక్టర్ ఐ జగదీశ్ అన్నారు,ఈ నెల 6 నుండి14వరకు అమనగల్ కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు,పలు రకాల పాత కేసులను పరిష్కరించుకోనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో నమోదైన కేసులు,క్రిమినల్ కేసులు.సివిల్ కేసులు,భూతగాదల కేసులు,యాక్సిడెంట్ కేసులు,కుటుంబ తగాదాల కేసులు,చిన్న చిన్న దొంగతనాల కేసులు,ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు,ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగాపరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహాభావంతో మెలగడానికి ఈ లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు,ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా తొలగించుకునే అవకాశం ఉందని ఇన్ స్పెక్టర్ స్పష్టం చేశారు, చట్టసమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే దీని ముఖ్య ఉద్దేశమని మాడ్గుల పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీశ్ అన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులను ఆపాలి..

## -ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని



బోనకల్: డిసెంబర్ 5 .నిజం చెపుతాం: తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఐఎంఎ, హెచ్ఆర్ డి ఏ పేరుతో గ్రామీణ వైద్యులపై కొందరు డాక్టర్లు చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సంఘం సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మినేని మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యుల క్లినిక్లపై పోలీసులతో వచ్చి భయబ్రాంతులను గురిచేసి దాడులు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఏపి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇప్పించారని, సర్టిఫికెట్స్ మాత్రం అందలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని, గుర్తింపు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిందని గుర్తుచేశారు. ప్రజారోగ్యం గ్రామీణ వైద్యులతోనే నష్టం వాటిల్లుతుందని అనట్లుగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఐఎంఎ, హెచ్ ఆర్ డి ఏ లు ప్రచారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యులను సమూలంగా తొలగించేందుకు టిఎన్ఎంసి కుట్ర పన్నిందని ప్రభుత్వం దృష్టిసారించి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నాటి శిక్షణ కార్యక్రమాన్ని పునరుద్దరించి, సర్టిఫికెట్ అందజేయాలని కోరారు. ప్రవేట్ అసుపత్రిలలో ఎంతవరకు అర్హత ఉన్న వారు విధులు నిర్వర్తిస్తున్నారో తెలపాలని ఇండియన్ మెడికల్ ఆసోసియేషన్ నీ డిమాండ్ చేశారు. మెడికల్ షాపులలో ఫార్మసిస్టులు లేకుండా విక్రయాలు జరుపుతున్నారని, కిరాణ షాపులలో మందులు విక్రయాలు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వాలు ఎందుకు నోరుమెదపవని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యుల అవసరం గ్రామాలలో ఉందని ప్రజాఅభిప్రాయాలతో సంతకాల సేకరణ చేయించి కలెక్టర్, రాష్ట్ర గవర్నర్, తెలంగాణ హైకోర్టులకు పోస్ట్ ద్వారా పంపే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్, సంఘం జిల్లా నాయకులు కొంగర గోపి, జెడీధనమూర్తి, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వై గౌతమ్, పి బాలు, ఆకెన పవన్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ కృషి ఫలితమే

## - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం డి యూసఫ్,

## - ముగిసిన బిల్డింగ్ వర్కర్స్ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులు.

భద్రాచలం డిసెంబర్ 4 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావుభద్రాద్రి కొత్తగూడె జిల్లా:పాల్వంచ, దేశంలో, రాష్ట్రంలో కార్మికులందరూ అనుభవించే ప్రతి హక్కుఏఐటీయూసీ కృషి పోరాట ఫలితమేనని,ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎం డి యూసఫ్,అన్నారు.బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్, రాజకీయ సైతాంతిక శిక్షణ తరగతులు రెండు రోజులపాటు జరిగే సభ లో ముఖ్యఅతిథిగా హాజరై,మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను లేబర్ కోడులను రద్దు చేయాలని అదేవిధంగా జాతీయ కనీస వేతనం చట్టం ప్రకారం అసంఘటిత కార్మికులందరికీ సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పించాలని అన్నారు, కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేస్తూఈ దేశ ప్రజలకు,కార్మికవర్గా పట్ల విపక్ష చూపిస్తున్నారని అన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిలుస్తుందని, ఉద్యమాలు, పోరాటాల నిర్వహిస్తామని హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, భవిష్యత్తులో సంక్షేమ బోర్డును ప్రైవేటుపరం చేసే ఆలోచన విరమించుకోవాలని, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బోర్డును కార్మిక సంఘాల నాయకులతో నిర్మించి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రచార ఆందోళనలు యూనియన్ నిర్మాణం ను బొందించారు.ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు కమ్యూనిస్టు మూల సూత్రాలు అనే అంశం బోధించారు ఈ కార్యక్రమం లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ . ప్రధాన కార్యదర్శి మార్గోని ప్రవీణ్ కుమార్ , నాయకులు లక్ష్మి నారాయణ , వేల్పుల మల్లికార్జున్ , వెంకటేశ్వర్లు ,జడి పాశం కడారి రాములు వెంకటస్వామి సమ్మయ్య లావణ్యా అన్నారపు వెంకటేశ్వర్లు గిరీ ఇట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో షాద్ నగర్ లో నయా బస్తీ దవఖాన ప్రారంభం



షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 5 షాద్ నగర్ లో బస్తి దవఖాన అనుమతి అయినందువలన, శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఓల్డ్ మార్కెట్ లో ఉన్న అగ్రికల్చరల్ ఓల్డ్ ఆఫీసును, బస్తి దవఖానాకు ఇవ్వడం జరిగింది. ఇట్టి బస్తి దవఖాన త్వరలో పేద ప్రజల ప్రజారోగ్యంకి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వెంటనే ఒక నెల నుంచి రెండు నెలలో అన్ని హంగులతో నూతనీకరించి పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లాకి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి జిల్లా ఆఫీసర్లు ఓల్డ్ మార్కెట్ యార్డ్ లోని బస్తి దవఖాన కు ఇచ్చిన బిల్డింగ్ ను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో పి.ఓ అర్బన్ హెల్త్ డాక్టర్ వినోద్ గారు, మెటర్నల్ మరియు చైల్డ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పూనమ్ మేడం, డిపిఓ - ఎన్ హెచ్ఎం అక్రమ్, షాద్ నగర్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇర్విన్ లో అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



మాడ్గుల డిసెంబర్ 05 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో ఎరుకలి శివకుమార్ గౌడ్ కన్నె స్వామి ఇంటి వద్ద గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాడ్గుల,ఇర్విన్, చారకొండ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని,ఇర్విన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శేఖర్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి,సూదిని వేణుగోపాల్ రెడ్డిలను కన్నే స్వామి ఎరుకలి శివకుమార్ గౌడ్ వారిని శాలువతో సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో గురుస్వామి కాసోజు శ్రీశైలం చారి, ఈసం తుప్పలయ్య గౌడ్ , అంతిరెడ్డి రాజురెడ్డి, పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్, గుండె వెంకటేష్ గౌడ్, జవాజి శంకర్ గౌడ్,పగడాల శ్రీశైలం,పందుల శంకర్ గౌడ్, కడారి మొగులయ్య, బూడిది పర్వతాలు,పగడాల నరేష్, మోహన్, రాకేష్, జగదీష్,రాము,నరేష్,రాజు, వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల శ్రీశైలం,కడారి కమలేష్ యాదవ్, ఆర్కంకంటి కిరణ్, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి క్రికెట్ క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే




భద్రాచలం డిసెంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం పట్టణపరిధిలోని కాలేజ్ క్రీడాప్రాంగణంలో భద్రాద్రి క్రిక్రెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో"జిల్లా స్థాయి బౌంటి లైట్ వెయిట్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్'ను స్థానిక క్రీడానిపుణులు,టోర్నీ నిర్వాహుకులు మరియు పలువురు నాయకుల సమన్వయంతో జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించిన నియోజకవర్గశాసనసభ్యులు.ప్రజాసేవకులుతెల్లం వెంకటరావు,ఈ సందర్భంగామొదటి మ్యాచ్ ఎమ్మెల్యే తెల్లం ప్యానెల్ మరియు భద్రాచలం పోలీస్ జట్లమధ్య హెూరాహెూరీగా జరుగుతుందిఈ క్రీడా కార్యక్రమంలోభద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్,టోర్నీనిర్వాహుకులుక్రీడాకారులు-మండలపార్టీనాయకులు.మాజీప్రజాప్రతినిధులు,పలు ప్రాంతాలు యువకులు, కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ జే.ఏ.సీ ఆధ్వర్యంలో 7వ తారీఖున ఆటోలు బందు




భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో తెలంగాణ ఆటో యూనియన్.జే.ఏ సి.ఆధ్వర్యంలో ఆటోలు నడిపే కార్మికులు స్వచ్ఛంగా డిసెంబర్ 7 తారీఖున ఆటోలు బందుకు పిలుపునివ్వడంతో బూర్గంపాడు మండలంలో ఉన్నటువంటి ఆటో యూనియన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతి ఆటో జే.ఏ.సీ పిలుపు మేరకు ఆటోలు 7 తారీఖున బంద్ చేయాలని పిలుపునిచ్చిన బూర్గంపాడు ఆటో యూనియన్అధ్యక్షులు.బూర్గంపాడుఆటో యూనియన్ అధ్యక్షులు సాధిక్ పాష, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం అధ్యక్షులు శ్రీను, క్రాస్ రోడ్ అధ్యక్షులు సాంబ, ఇర వెండి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం అధ్యక్షులు వెంకన్న, మొరంపల్లి బంజర అధ్యక్షులు పవన్, సార పాక గాంధీనగర్ అధ్యక్షులు జానీ, నరసింహారావు, సారపాక టౌన్ అధ్యక్షులు సయ్యద్ టిప్పు సుల్తాన్, ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ఆటోలకు బందుకు పిలుపునివ్వగాముఖ్యఅతితులుగా పాల్గొన్న జేఏసీ భద్రాచలం, బూర్గంపాడు, అధ్యక్షులు అమీర్ పాష, బూర్గంపాడు మండల అధ్యక్షులు ఎమ్మెస్ కే. అబ్దుల్లా, మండల వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ టిప్పు సుల్తాన్, మండల ప్రధాన కార్యదర్శి సాధిక్ పాష, మరియు బూర్గంపాడు మండలంలో ఉన్న తొమ్మిది అడ్డాల యూనియన్ సభ్యులు ఆటోకార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.